# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 74 | గురువారం 14-03-2025 | పేజీలు : 12 | వెల-6




### 2 లక్షల మందికి

## మైక్రోసాఫ్ట్ శిక్షణ

**మంత్రి లోకేశ్ సమక్షంలో మైక్రోసాఫ్ట్‌తో ఎస్‌డీసీ ఒప్పందం**



కృత్రిమ మేధ(ఏఐ) నైపుణ్యాభివృద్ధిలో రెండు లక్షల మంది యువతకు ఏపీ స్కిల్ డెవల్‌పమెంట్ కార్పొరేషన్ (ఎస్‌డీసీ) ద్వారా మైక్రోసాఫ్ట్ సంస్థ శిక్షణ ఇవ్వనుంది. గురువారం వెలగపూడి సచివాలయంలో మంత్రి లోకేశ్ సమక్షంలో మైక్రోసాఫ్ట్, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థల మధ్య ఈ మేరకు అవగాహన ఒప్పందం కుదిరింది. వృత్తి విద్య, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు, యువతలో ఏఐ, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంలో ప్రాథమిక నైపుణ్యాలను పెంపొందించి... రాష్ట్రంలో ఐటీ ఆధారిత, ఇతర పరిశ్రమలకు అవసరమైన సిబ్బందిని తయారు చేయడం ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశమని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... అంతర్జాతీయంగా ఏఐ, అధునాతన టెక్నాలజీల్లో వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని ఉద్యోగావకాశాలను దక్కించుకునేలా మైక్రోసాఫ్ట్ శిక్షణ ఇస్తుందన్నారు.

**బేవరేజెస్‌లో నేటికీ సజ్జల పెట్టిన కంపెనీ**
**సర్వీస్ ప్రొవైడర్‌గా కొనసాగుతున్న విశిష్ట**
**అక్కడి నుంచే వైసీపీ నేతలకు సమాచారం**
**డిస్టిలరీ నుంచి డిపోల దాకా అంతా తాడేపల్లికి**
**మిగులు మద్యం లెక్కల్లోనూ 'విశిష్ట' మాయ**
**ఏరికోరి తెచ్చి పెట్టిన 'సలహాదారు సజ్జల'**
**కంపెనీలు, కమీషన్ల లెక్కల్లో ఇదే కీలకం**
**తాజా సమాచారం తెలుసుకుంటూ జాగ్రత్తలు**



# తాడేపల్లి కళ్లు!

ప్రభుత్వం మారిపోయింది.. కాబట్టి వ్యవస్థ మొత్తం కూటమి ప్రభుత్వ కనుసన్నల్లో నడుస్తోందని అనుకుంటే పొరపాటే! ఎక్సైజ్ శాఖకు సంబంధించిన సమాచారం అంతా ఇప్పటికీ తాడేపల్లి ప్యాలెస్‌కు చేరుతోంది. అది కూడా అడపాదడపా కాదు. చీమ చిటుక్కుమన్నా తాడేపల్లి ప్యాలెసకు, గత ప్రభుత్వంలో సలహాదారుగా పనిచేసిన సజ్జల రామకృష్ణారెడ్డికి తెలిసిపోతోంది. మద్యంలో ఆనాడు భారీగా అక్రమాలకు పాల్పడ్డ వైసీపీ పెద్దలకు ఇది మంచి అవకాశంగా మారింది. సజ్జల తెచ్చిపెట్టిన విశిష్ట అనే కంపెనీ ఎక్సైజ్‌లో సర్వీసు ప్రొవైడర్‌గా ఇప్పటికీ కొనసాగుతుండటమే ఇందుకు కారణం. బేవరేజెస్ కార్పొరేషన్ ప్రతిరోజూ ఇచ్చే ఆర్డర్లు, డిస్టిలరీల నుంచి మద్యం డిపోలకు చేరుతున్న మద్యం లెక్కలు, అక్కడి నుంచి ఏ షాపులు, ఏ బార్లకు వెళ్తోంది... మద్యం కంపెనీలకు ప్రభుత్వం చేస్తున్న చెల్లింపుల వివరాలు... సర్వం తాడేపల్లి ప్యాలెసకు ఈ సంస్థ ద్వారా చేరిపోతున్నాయి. నిజానికి, విశిష్ట రాకను అప్పట్లో బేవరేజెస్ కార్పొరేషన్ వ్యతిరేకించింది. అయినా, సజ్జల పట్టుబట్టి ఈ కంపెనీని కార్పొరేషన్‌లో పెట్టారు. ఒకరకంగా మొత్తం శాఖను ఆ కంపెనీ చేతిలో పెట్టారు. అయితే ప్రభుత్వం మారి పది నెలలు అవుతున్నా ఇప్పటికీ ఎక్సైజ్ శాఖ ఆ కంపెనీనే కొనసాగిస్తోంది. ఇదే అదనుగా భావించిన 'సజ్జల' కంపెనీ విశిష్ట రోజువారీ ఆర్డర్లు, అమ్మకాలు మొత్తం లెక్కలను తాడేపల్లి ప్యాలెసకు చేరవేస్తోంది.

### జగన్ ను కలిసిన పిన్నెల్లికి చెందిన 400 కుటుంబాలు

**పిన్నెల్లిలో 400 వైసీపీ సానుభూతిపరుల**
**కుటుంబాలపై గ్రామ బహిష్కరణ**
**ఛలో పిన్నెల్లికి సిద్ధమవుతున్న వైసీపీ**
**అందరికీ పార్టీ అండగా ఉంటుందన్న జగన్**



వైసీపీ అధినేత జగన్ ను గురజాల నియోజకవర్గం మాచవరం మండలం పిన్నెల్లి గ్రామస్తులు కలిశారు. గ్రామంలోని 400 సానుభూతిపరుల కుటుంబాలపై గ్రామ బహిష్కరణ వేటు వేశారు. ఇదే అంశంపై వైసీపీ హైకోర్టులో పోరాడుతోంది. ఛలో పిన్నెల్లి కార్యక్రమానికి వైసీపీ సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా పిన్నెల్లి గ్రామం వైసీపీ సానుభూతిపరులతో జగన్ మాట్లాడుతూ... పూర్తి న్యాయ సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలోకి వస్తే చంపేస్తామని కూటమి నేతలు బెదిరిస్తున్నారని జగన్ కు వారు చెప్పారు.

# వెలుగు బాట



**గత ఐదేళ్లూ కమీషన్ల కోసమే విద్యుత్ కొనుగోళ్లు**
**ఆ భారం ప్రజలపై వేసి భారీగా బాదుడు**
**వివిధ చార్జీల పేరిట 32 వేల కోట్ల వడ్డింపు**
**ప్రాజెక్టుల జాప్యం, అనాలోచిత నిర్ణయాలు..**
**తొమ్మిది నెలల్లోనే పరిస్థితిని గాడిన పెట్టాం**
**యూనిట్ ధర 5.16 నుంచి 4.80కు తెస్తాం**
**ఇంధన రంగంలోకి రానున్న 10 లక్షల కోట్లు**
**వచ్చే నాలుగేళ్లు విద్యుత్ చార్జీలు పెంచం**
**అసెంబ్లీలో సీఎం చంద్రబాబు స్పష్టీకరణ**

"ముప్పై ఏళ్ల క్రితం విద్యుత్ సంస్కరణలకు శ్రీకారం చుట్టినప్పుడు నన్ను ప్రపంచ బ్యాంకు జీతగాడని అన్నారు. రాష్ట్రం కోసం ఆ మాటలు పడ్డాను. రాష్ట్ర విభజన తర్వాత కరెంటు కోతల్లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాను. 2018 నాటికి మిగులు విద్యుత్‌లోకి తీసుకొచ్చాను. అయితే గత వైసీపీ ప్రభుత్వం తన మూర్ఖపు నిర్ణయాలతో రాష్ట్రాన్ని లోటు పరిస్థితికి తీసుకొచ్చింది. వివిధ చార్జీల పేరిట రూ.లక్ష కోట్ల భారం వేసింది. కమీషన్ల కోసం ఎక్కువ ధరలకు విద్యుత్ కొనుగోలు చేసి.. ఆ భారమంతా మోపి ప్రజలను బాదేసింది. రాబోయే నాలుగేళ్లలో ఒక్క పైసా కూడా చార్జీలు పెంచం."



**విపక్ష ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు**
**గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై**
**అధికార, విపక్షాల వాగ్వాదం**
**'సభ మీ ఒక్కరి సొంతం కాదు' అని స్పీకర్‌ను**
**ఉద్దేశించి జగదీశ్ రెడ్డి వ్యాఖ్య**
**సభాపతిని బెదిరించే ధోరణి వద్దన్న**
**శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల**
**స్పీకర్‌ను ఏకవచనంతో సంబోధించడంపై**
**అధికార పార్టీ సభ్యుల ఆగ్రహం**
**జగదీశ్ రెడ్డి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని**
**క్షమాపణ చెప్పాలని డిమాండ్**
**సమావేశాలు ముగిసేదాకా ఆయన్ను సస్పెండ్**
**చేస్తున్నట్టు ప్రకటించిన స్పీకర్**
**బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఆందోళన తదుపరి**
**చర్యల కోసం ఈ అంశాన్ని ఎథిక్స్ కమిటీకి**
**పంపాలని సభ నిర్ణయం**

# మాట.. మంట

'సభ మీ ఒక్కరి సొంతం కాదు' అంటూ.. నిండు సభలో అసెంబ్లీ స్పీకర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. ప్రస్తుత సమావేశాలు ముగిసేదాకా ఆయన్ను సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రకటించారు! గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదం తెలిపే తీర్మానంపై చర్చలో భాగంగా గురువారం సభలో అధికార, విపక్షాల మధ్య జరిగిన వాగ్వాదంతో అసలే ఉద్రిక్తంగా ఉన్న వాతావరణం.. జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలతో మరింత వేడెక్కింది! ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, స్పీకర్‌కు క్షమాపణలు చెప్పాలని అధికార పార్టీ ఎమ్మెల్యేలు పట్టుపట్టారు. ఒక దశలో.. జగదీశ్‌రెడ్డిపై బహిష్కరణ వేటు వేస్తారనే ప్రచారం కూడా జరిగింది. కానీ ఆయన్ను సస్పెండ్ చేస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు. తదుపరి చర్యలపై చర్చించేందుకు ఈ అంశాన్ని ఎథిక్స్ కమిటీకి సిఫారసు చేయాలని సభ నిర్ణయించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత అసెంబ్లీలో తొలి సస్పెన్షన్ ఇదే. గురువారం సభ ప్రారంభం కాగానే విప్ ఆది శ్రీనివాస్.. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమర్థించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా ఛిన్నాభిన్నం చేసిందని.. పదేళ్ల విధ్వంసాలతో గాయపడ్డ తెలంగాణ ఇప్పుడు కోలుకుంటోందని ఆది శ్రీనివాస్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. 'కమీషన్ ఫర్ ఫోర్ మెంబర్స్' అంటూ.. కేసీఆర్, కేటీఆర్ కవిత, హరీశ్ పేర్లను పరోక్షంగా ప్రస్తావించి, విమర్శించారు. 'గవర్నర్ ప్రసంగం కూడా వినలేని ప్రతిపక్షం అవసరమా?' అని ప్రజలు అనుకుంటున్నారని వేముల వీరేశం మండిపడ్డారు. వారి తర్వాత.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మాట్లాడారు.

## రాజధానికి జల రవాణా?



**నిర్మాణ పనులకు సామగ్రి తరలింపుపై ప్రభుత్వ దృష్టి.. రోడ్డు మార్గం కంటే ఖర్చు తక్కువ**
**2017లోనే కృష్ణా నదిలో జల రవాణా మార్గం అభివృద్ధి పనులకు శ్రీకారం**
**ముక్త్యాల నుంచి హరిశ్చంద్రాపురం వరకు జీఎన్‌టీ కేసులతో అంతరాయం**

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులే మానవాళి ఆరోగ్యానికి రక్ష





## ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి.. భూమి సారవంతంగా ఉండే చర్యలు చేపట్టాలి.. జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య..

**కర్నూలు , పల్లె వెలుగు.**.....ప్రకృతి వ్యవసాయం పై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని , ప్రకృతి వ్యవసాయమే మన ఆరోగ్యానికి రక్ష అని జిల్లాస్థాయి ప్రకృతి వ్యవసాయ ఖరీఫ్ పంటలు2025-26 సమీక్ష సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య తెలియజేశారు.గురువారం ఉదయం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో వ్యవసాయం మరియు అనుబంధ శాఖల తో ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక 2025-26 రైతు సాధికార సంస్థ- ప్రకృతి వ్యవసాయం పై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం లో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.

జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... ఇపుడు వ్యవసాయం ఖరీదైన క్రిమిసంహార మందులు మరియు ఎరువులతో జరుగుతున్నది అని దీనివల్ల ఆ విష ప్రభావం ఉత్పత్తి అయ్యే పండ్లు, కూరగాయలు మరియు ఆహార దినుసులలో కి ప్రవేశిస్తున్నది. ఆ విధమైన ఆహారాన్ని మనము తీసుకోవడము వలన మన ఆరోగ్యం వివిధ అనారోగ్యాల వలన చెడిపోతున్నది. అలాగే నేల కూడా విషతుల్యమై పంటలు సరిగా పండని నిస్సారమైన భూములుగా మారిపోతున్నాయి. దీన్ని నివారించడానికి మనము ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని తెలియజేశారు. కావున అన్ని వ్యవసాయ శాఖలకు చెందిన సిబ్బంది గ్రామస్థాయిలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించి వారికి కావలసిన విషయపరిజ్ఞానాన్ని అందజేసి వారు తక్కువ ఖర్చుతో జీవామృతాలు మరియు మంచి విత్తనాలతో పంటలు పండించే విధానాన్ని రైతులకు అందజేయవలసిందిగా కోరారు. జిల్లా లో ఎంత మంది రైతులు ఉన్నారు , ఎంతమంది ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారు అన్న వివరాలు సేకరించుకొని ప్రకృతి వ్యవసాయం చేయడానికి అందరిని ప్రేరేపించి ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రకృతి వ్యవసాయం చేసే చర్యలు ముఖ్యంగా వివరించి ప్రోత్సహించవలసిందిగా కోరారు.అంతకుముందు జిల్లా వ్యవసాయ అధికారిని వరలక్ష్మి మాట్లాడుతూ... 2016లో రైతు సాధికారత సంస్థను ప్రారంభించారు. అప్పటినుండి రసాయనాలు వాడకుండా వ్యవసాయం చేయటం, నీటిని పొదుపుగా వాడటం, విత్తనం నాటిన నుండి తిరిగి విత్తనం ఉత్పత్తి వచ్చేంతవరకు తీసుకోవలసిన చర్యలు, సూచనలు ప్రకృతి వ్యవసాయంలో ప్రదర్శిస్తూ విషరహితమైన వ్యవసాయ ఉత్పత్తులు అందించడమే లక్ష్యంగా సిబ్బంది కృషి చేస్తున్నారని, అది కొనసాగిస్తూ ఇప్పుడు ఆ సంఖ్యను గణనీయంగా పెంచే చర్యలు తీసుకోవాల్సిందిగా సిబ్బందిని కోరారు. ఈ సమావేశాన్ని పురస్కరించుకొని డి ఆర్ డి ఎ పిడి రమణారెడ్డి మాట్లాడుతూ... ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ఇప్పుడు ప్రచారం చేస్తూ గ్రామీణ ప్రాంతాలలో గణనీయంగా ప్రకృతి వ్యవసాయదారుల సంఖ్యను పెంచుకోవడం చాలా అవసరం అని తెలియజేశారు. గతంలో అధిక ఉత్పత్తుల కొరకు కెమికల్స్ వాడి నేలను నిస్సారవంతం చేశామని ఇప్పుడు సరిదిద్దుకోవలసిన అవసరం ఏర్పడిందని అందరూ ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేస్తున్నారని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమం గ్రామం స్థాయిలో చేసి అతి తక్కువ పెట్టుబడులతో ప్రకృతి వ్యవసాయం చేసే విధంగా సిబ్బంది కృషి చేయాలని కోరారు. కర్నూలు జిల్లాలో 1,15,000 మంది మహిళా సంఘం సభ్యుల వారిని పెరటి తోటలు (కిచెన్ గార్డెన్స్ )వైపు ఆకర్షించే లక్ష్యాన్ని చేరుకోవాలని అందుకు అందరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తడకనపల్లె కు చెందిన జుబేదా బేగం ప్రకృతి వ్యవసాయం(పాల ఉత్పత్తులు )మరియు ఉల్లిపాయల ప్రాసెసింగ్ ద్వారా నెలకు దాదాపు 50 వేల రూపాయలు , గూడూరు కు చెందిన బత్తిన లక్ష్మి దాదాపు 40 వేల రూపాయలు సంపాదిస్తున్నట్టు తెలిపారు .బత్తిన లక్ష్మి ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రపంచ మహిళా దినోత్సవం రోజున ప్రకృతి వ్యవసాయం చేస్తున్నందుకు మార్కాపురం సభలో సన్మానించారు. చాకలి పుల్లయ్య నేషనల్ వైడ్ అవార్డు సాధించారు. మల్లికార్జున న్యాచురల్ ఫార్మింగ్ మార్కెటింగ్ వలన బెంగుళూరు మిల్లెట్ %డ% ఆర్గానిక్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్ సమావేశానికి హాజరయ్యారు. వీరిని జిల్లా జాయింట్ కలెక్టర్ అభినందించారు. ఈ సమావేశానికి ఏపీఎంఐపి పిడి ఉమామహేశ్వరమ్మ, హార్టికల్చర్ అధికారి రామాంజనేయులు, డిడి ఫిషరీస్ శ్యామల, ఏడి మార్కెటింగ్ నారాయణమూర్తి, అగ్రికల్చర్ ఆఫీసర్ లక్ష్మయ్య, డిఎల్ఎంపి, అగ్రికల్చర్ ఆఫీసర్లు, డిఆర్డిఏ ఏపీడీలు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ యూనివర్సిటీ లో అవినీతి అక్రమాలకు పాల్పడిన మాజీ అధికారి పై సిఐడి విచారణ ను వేగవంతం చేయాలని విద్యార్థి సంఘాల డిమాండ్



**కర్నూలు పల్లె వెలుగు.** రాయలసీమ యూనివర్శిటీ లో అవినీతి అక్రమాలకు పాల్పడిన మాజీ అధికారి పై సిఐడి విచారణ ను వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వర్శిటీ ముఖద్వారం ఎదుట నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప, భీమ్ ఆర్మీ రాష్ట్ర కన్వీనర్ యస్.విజయ భాస్కర్, అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ కన్వీనర్ మధుక్రిష్ణ లు మాట్లాడుతూ గత కొన్నేళ్ళుగా వర్శిటీ నందు ఉన్నత పదవులు పొంది ధనార్జనే ధ్యేయంగా పరిపాలన కొనసాగించి కొన్ని కీలక ఆర్థిక పరమైన అంశాలకు సంబంధించి వౌచర్స్, ఫర్నిచర్ మిస్సింగ్,కీలక ఫైళ్ల దొంగతనాలు ఇతర అంశాలకు సంబంధించి విజిలెన్స్, సి ఐ డి కేసులు ఉన్నప్పటికీ గత ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు.కూటమి ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి పెండింగ్ కేసులపై విచారణ చేపట్టి వర్సిటీ లో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని అన్నారు.పెండింగ్ కేసులను వెంటనే పూర్తి చేసి యూనివర్సిటీ లో పాలనను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేష్, అంజి, లోకునాయక్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# హైవే కాంట్రాక్టర్ నిర్లక్ష్య ధోరణి విడనాడి త్వరిత గతిన పనులు పూర్తి చేయాలి.

### ఎన్ హెచ్ 340బి పనులు త్వరగా పూర్తి చేయాలి- జి. తాండా వాసులు.

### దుమ్ము దూలితో ప్రయానికులకుఇక్కట్లు



**బేతంచెర్ల మార్చి 13 పల్లె వెలుగు.** నేషనల్ హైవే 340 బి సోమయాజుల పల్లె టు డోన్ నేషనల్ హైవే పనులను నిర్లక్ష్యం చేస్తూ ప్రయాణికుల జీవితాలతో చెలగాటం ఆడుతున నేషనల్ హైవే కాంట్రాక్టర్ ను గోరు మానుకొండ తండా ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నేషనల్ హైవే రోడ్డును పరిశీలించిన ప్రజలు ద్విచక్ర వాహణ దారులు కిందపడి కాలు చేతులు పోగొట్టుకుంటున్నారని,ఏదైనా మనిషికి ,ప్రయాణికుని ప్రాణాలతో జరగరానిది,జరిగితే త్రీవ పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఒకవేళ మనిషి ప్రాణం పోతే, కోటి రూపాయల పరిహారం చెల్లించవలసిన వస్తుందని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా నేషనల్ హైవేని త్వరగా పూర్తిచేసి, ప్రజల, ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా త్వరగా పూర్తి చేయాలని, లేకపోతే స్థానిక ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి మరియు రాష్ట్ర ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో గోరుమానుకొండ తాండ గ్రామ పెద్దలు రవీంద్ర నాయక్, నాగేశ్వరావు నాయక్,స్వామి గౌతమ్ నాయక్,నాయక్, వెంకటేష్ నాయక్,శంకర్ నాయక్,రాముడు నాయక్, శీను నాయక్, దేవా నాయక్ తదితరులు పాల్గొన్నారు

# పాణ్యం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ



### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**పాణ్యం/నంద్యాల మార్చి 13. పల్లె వెలుగు.. :**రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ జిల్లా జి. రాజకుమారి వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం పాణ్యం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేస్తూ అక్కడ సిబ్బంది పనితీరు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, రోగుల సదుపాయాల గురించి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ల నైట్ డ్యూటీలు రోస్టర్ రిజిస్టర్ ప్రకారం షిఫ్ట్ పద్ధతిలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. నెలకు ఎన్ని డెలివరీలు జరుగుతున్నాయి? ఇందులో సాధారణమైనవి, ఎన్ని, సిజేరియన్ వి ఎన్ని జరుగుతున్నాయని వివరాలు అడిగి తెలుసుకుంటూ ఎందుకు సిజేరియన్ డెలివరీలే అధికంగా జరుగుతున్నాయని కలెక్టర్ వైద్యాధికారులను ప్రశ్నించారు. అటెండెన్స్ రిజిస్టర్ చెక్ చేస్తూ సిహెచ్సిలో నలుగురు డాక్టర్లు ఉండాల్సి ఉండగా ఒక అనస్తీసియా డాక్టరే విధులు నిర్వహిస్తున్నారని మిగిలిన డాక్టర్లు ఎక్కడ అని కలెక్టర్ ప్రశ్నించగా ఒకరు నైట్ డ్యూటీ చేశారని, మరొకరు ట్రైనింగ్ కు వెళ్లారని వైద్య సిబ్బంది కలెక్టర్ కు నివేదించారు. ఆసుపత్రిలో రోగులకు వైద్య సేవలు అందించాల్సిన సమయంలో ట్రైనింగ్ ఎందుకు వెళ్లారని సంజాయిషీ ఇవ్వాల్సిందిగా డిసిహెచ్ఎస్ ను కలెక్టర్ ఆదేశించారు. ఆస్పత్రిలో వైద్యసేవల కోసం వచ్చిన రోగులతో ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈఈ హాస్పిటల్ ఆన్లైన్ రిజిస్టర్లు, ఫార్మసీ రికార్డ్స్, డెలివరీ రిజిస్టర్, లేబరేటరీ తదిత రికార్డులను కలెక్టర్



పరిశీలించారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా స్టాక్ పూర్తికాక ముందే ఇండెంట్ చేసి మందులను తెప్పించు కోవాలన్నారు. గర్భిణీల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. ఆసుపత్రిలో అంతర్గత రోడ్లు, లైటింగ్ లేదని రోగులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా త్వరలోనే మంజూరు చేయిస్తామని కలెక్టర్ తెలిపారు.అనంతరం పాణ్యం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాన్ని తనిఖీ చేస్తూ సదుపాయాల గురించి ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట పాణ్యం తాసిల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి, ఎంపీడీఓ అధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న పెనాల్టీ కేసులను త్వరితగతిన పరిష్కరించండి

### -జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్




**నంద్యాల . మార్చి 13 . పల్లె వెలుగు.** సమాచార హక్కు చట్టం -2005 కు సంబంధించి పెండింగ్ లో ఉన్న పెనాల్టీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకునే అంశంపై జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ అన్ని శాఖల జిల్లా అధికారులకు అవగాహన కల్పించారు. గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో సమాచార హక్కు చట్టం-2005 పై డిఆర్ఓ జిల్లా అధికారులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఓ రవి కుమార్, సి-సెక్షన్ సూపరింటెండెంట్ శుభకర్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి. రామునాయక్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం-2005కు సంబంధించి పెండింగ్ లో ఉన్న పెనాల్టీ కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కార్యాలయంలో 4(1)బి రిజిస్టర్ తో పాటు రిజిస్టర్ 1 %డ% 2 తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. సమాచార హక్కు చట్టం క్రింద వచ్చే దరఖాస్తులను 30 రోజులలోపు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గడువు లోపు సమాచారం ఇస్తుంటే పేజికి రూ.2/- చొప్పున వసూలు చేయాలని, ఒక వేళ గడువు దాటిన యెడల దరఖాస్తుదారుడికి ఉచితంగా సమాచారం ఇవ్వాల్సి ఉంటుందన్న విషయాన్ని అధికారులు గుర్తు ఉంచుకోవాలన్నారు. ఒకవేళ మీకు సంబంధం లేని విషయం అయితే సెక్షన్ 6(3) క్రింద సదరు అంశం మాకు సంబంధం లేదని 5 రోజులలోపు తిరిగి పంపేలా చూడాలన్నారు. అదే విధంగా సెక్షన్ 2(సి) క్రింద ప్రజా ప్రయోజనాలకు సంబంధించి ఏవైనా దరఖాస్తులు అడిగినప్పుడు సమాచారం ఇవ్వాల్సిన అవసరం లేదని, తదితర సెక్షన్లపై డిఆర్ఓ అవగాహన కల్పించారు. ప్రతి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డును తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అందులో పిఐఓ పేరు, ఫోన్ నెంబరుతో పాటు అప్పీలేట్ అధికారి పేరు, ఫోన్ నెంబరు కూడా అందరికీ కనబడేలా డిస్ప్లే చేయాలన్నారు.అనంతరం సమాచార హక్కు చట్టం-2005 ప్రకారం ఏ సమాచారాన్ని ఇవ్వవచ్చు, ఇవ్వకూడదనే అంశాలపై కలెక్టరేట్ సిబ్బంది అవగాహన కల్పించారు.

### మంత్రాలయం నియోజక ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి గారు ఆదేశాలు మేరకు మండల యువనాయకులు చింతలాగేని నర్సారెడ్డి మీడియా సమావేశం



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు.:** కోసిగి: మంత్రాలయం నియోజక ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి గారు ఆదేశాలు మేరకు మండల యువనాయకులు చింతలాగేని నర్సారెడ్డి మీడియా సమావేశం ఏర్పటు చేయడం జరిగింది. గత వైసిపి ప్రభుత్వం యువతను జాబ్ క్యాలెండరు రూపంలో మోసం చేసి గద్దె దిగి,నేడు యువత పోరు అని కార్యక్రమం చేపట్టడం వైసిపి పార్టీకి చెందిందని టీడీపీ యువ నాయకులు చింతలగేని నర్సారెడ్డి ఆరోపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి యువత పోరు జగన్ రెడ్డి ఇంటి ముందు యువత పోరు ధర్నా చేయాలని కోరారు. గత వైసిపి ప్రభుత్వం హాయంలో ఐదేళ్లుగా పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,వసతి దీవెన,విద్యార్థులకు చెల్లించకుండా మోసం చేసింది జగన్ రెడ్డి కదా అని ప్రశ్నించారు.నిజంగా నేడు వైసిపి నాయకులు పోరు చేయాల్సి వస్తె ముందుగా తాడేపల్లి ప్యాలస్ ముందు ధర్నా చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు గడ్డ గోపాల్,సాతనూరు,రామిరెడ్డి,ఉప్పలపాటి అర్జున్ , ఐరణగల్లు నరసన్న తదితరులు పాల్గొన్నారు.

# సంగం లో నకిలీ ఎస్సై అరెస్టు



**నెల్లూరు చీఫ్ బ్యూరో మార్చి 13 పల్లె వెలుగు** సంగం లో నకిలీ ఎస్సై గా చెలామణి అవుతూ తిరుగుతున్న హరీష్ అనే వ్యక్తిని సంగం పోలీస్ లు అరెస్ట్ చేశారు. సంగం పోలీస్ స్టేషన్లో నకిలీ ఎస్సై అరెస్ట్ గురించి ఆత్మకూరు డిఎస్పీ వేణుగోపాల్ , సీఐ వేమారెడ్డి మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. సంగం కొత్త చెక్ పోస్ట్ వద్ద నకిలీ ఎస్సై గా వేషధారణ వేసి వాహనాలు ఆపి రికార్డులు పరిశీలిస్తుండగా రాబడిన సమాచారం మేరకు అరెస్ట్ చేశామని తెలిపారు.ముద్దాయి నుండి కారు,నకిలీ యూనిఫాం,బెల్ట్,సింహాలు,బూట్లు, నేం ప్లేట్ , టోపీ,నక్షత్రాలు స్వాదీనం చేసుకున్నామని అన్నారు. సిద్ధీపురం కి చెందిన హరీష్ అనే ముద్దాయి 2023 లో వచ్చిన ఎస్సై ఫలితాల్లో సెలెక్ట్ అయ్యానని నమ్మించి.. నకిలీ ఎస్సై వేషధారణ వేసి మోసం చేస్తూ తిరుగుతున్నాడని తెలిపారు. సైజుకు తగ్గట్టు ఎస్సై యూనిఫాం లు కుట్టించుకుని బెల్ట్,సింహాలు,బూట్లు, నేం ప్లేట్ , టోపీ,నక్షత్రాలు తయారుచేయించుకుని నకిలీ ఎస్సై గా చెలామణి అవుతూ పలు ప్రాంతాలలో వాహనాలు నిలిపి నగదు వసూల్లకు పాల్పడుతున్నాడని వెల్లడించారు. ముద్ధాయిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిస్తామని చెప్పారు.డిజిటల్ అరెస్ట్ లను ఎవరూ నమ్మకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు.డిజిటల్ అరెస్ట్ లో గురించి కాల్స్ వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.కేసును చేదించడం లో ప్రతిభ కనబరిచిన సిఐ వేమారెడ్డి,ఎస్సై రాజేష్,సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమం లో ఎస్సై రాజేష్,సిబ్బంది పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ర్యాలీ

### -ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా



**నంద్యాల క్రైమ్ . మార్చి 13 . పల్లె వెలుగు** :నంద్యాల ట్రాఫిక్ పోలీసులు మరియు, ప్రభాత్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ , పార్నపల్లి సంయుక్తంగా రోడ్ సేఫ్టీ ట్రాఫిక్ నియమ నిబంధనలపై ఫ్లక్ కార్డులు చేత పట్టుకొని ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నంద్యాల పట్టణ కేంద్రంలోని టెక్కే నుండి గాంధీ చౌక్ వరకు సుమారు 120 మంది విద్యార్థులతో మరియు ట్రాఫిక్ అధికారులు మరియు సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు.మోటార్ వెహికల్స్ ఎంవి చట్టం ఉల్లంఘనల ప్రభావం మరియు పెరిగిన చలాన్ల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.విద్యార్థులు ఫ్లక్ కార్డులు పట్టుకుని, హెల్మెట్ ధరించడం, సీట్బెల్ట్ ఉపయోగించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వంటి ఇతర అంశాల తో నినాదాలు చేశారు.ర్యాలీ సందర్భంగా మద్యం తాగి వాహనం నడపడం, అతివేగం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఉపయోగించడం వంటి ఉల్లంఘనలకు పెరిగిన జరిమానాల గురించి సమాచారం ఉన్న పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ఎంత ముఖ్యమో ప్రజలకు తెలియజేయడమే లక్ష్యంగా ముందుకు సాగింది.స్థానిక ప్రజలు పోలీసు సిబ్బందిని మరియు విద్యార్థుల శ్రమను ప్రశంసిస్తూ, తమ మద్దతు తెలిపారు.

# రాజుపాలెంలో వ్యక్తి మృతి



**రాజుపాలెం మండలం పల్లె వెలుగు మార్చి :13** రాజుపాలెం మండలం గాదే గూడూరు గ్రామానికి చెందిన సుంకు ప్రసాద్, వయసు 56 సంవత్సరాలు తండ్రి: ఫకీరయ్య అను వ్యక్తి మోటార్ సైకిల్ లో గాదె గూడూరు గ్రామం నుండి ప్రొద్దుటూరుకు వెళుతుండగా మార్గమధ్యంలో రాజుపాలెం గ్రామంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు వద్ద రాజుపాలెం మండలం టంగుటూరు గ్రామానికి చెందిన కసా వెంకటసుబ్బారెడ్డి అను వ్యక్తి తన మోటార్ సైకిల్ లో ప్రొద్దుటూరు వైపు నుండి వెంగలాయపల్లెకు తన మోటార్ సైకిల్ లో వెళుతూ అతివేగంగా, అజాగ్రత్తగా పెట్రోల్ బంకు వైపుకు బండి మారల్చగా యాక్సిడెంట్ ను తప్పించుటకు ప్రయత్నించిన సుంకు ప్రసాద్ టీవీఎస్ వాహనం తగిలి కిందపడి ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయినాడు. రాజుపాలెం ఎస్ఐ గారు కేసు నమోదు చేసి తర్యాప్తు చేస్తున్నారు. యాక్సిడెంట్ ఈరోజు అనగా 13.03.2025 న 07.50 %ఖఎ% గంటలకు జరిగినది.

# మౌలిక వసతుల కల్పనే లక్ష్యం



## స్థాయి సంఘ సమావేశంలో మేయర్ బి.వై. రామయ్య 10 అజెండాలకు ఆమోదముద్ర రూ.2.06 కోట్ల వినియోగానికి పచ్చజెండా

**కర్నూలు పల్లె వెలుగు**... నగరంలో మౌలిక వసతుల కల్పనే తమ ప్రధాన లక్ష్యమని నగర మేయర్ బి.వై. రామయ్య అన్నారు. గురువారం నగరపాలక కార్యాలయంలో స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. 10 తీర్మానాలను, సాధారణ నిధుల నుండి రూ.2.06 కోట్ల నిధుల వినియోగానికి పచ్చజెండా ఊపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ప్రజా విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ, ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయిస్తున్నామన్నారు. సభ్యులు లేవనెత్తిన పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సమావేశంలో కమిషనర్ యస్.రవీంద్ర బాబు, సభ్యులు యునూస్, క్రాంతి కుమార్, జుబేర్, విక్రమసింహా రెడ్డి, మేనేజర్ యన్.చిన్నరాముడు, ఆరోగ్య అధికారి డాక్టర్ కే.విశ్వేశ్వర్ రెడ్డి, యస్ఈ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ ఇశ్రాయోలు, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, ఎగ్జామినర్ సుబ్రమణ్యం, ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, సీ3 జి.ఎం. శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

**ఆమోదించిన తీర్మానాలు:-** 1. 91 మంది క్లాప్ ఆటోల డ్రైవర్లకు మూడు నెలల బకాయిలు రూ.32.76 లక్షలను చెల్లించేందుకు పచ్చజెండా ఊపారు. 2. రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి లేఖ, ప్రజల కోరిక మేరకు దామోదరం సంజీవయ్య (చెక్‌పోస్ట్) నుండి గుంటూరు వెళ్ళు రహదారి విస్తరణ వెడల్పును 120 అడుగుల నుండి 100 అడుగులకు మార్పు చేయుటకు, బాధితులకు టిడిఆర్ బాండ్ల జారీ, ఆర్ అండ్ బి శాఖ నుండి నష్టపరిహారం అందించుటకు అనుమతులు ఇచ్చారు. 3. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వుల మేరకు పెద్దపాడు, ఏ.నాగలాపురం గ్రామాలకు 128 సర్వే నెంబర్ నందు 1.08 సెంట్ల భూమిని స్మశానానికి కేటాయిస్తూ ఆమోదించారు. 4. కాల పరిమితి ముగిసిన కొండారెడ్డి బురుజు సమీపంలోని పూల మార్కెట్‌ను టెండర్ ద్వారా ఇప్పటివరకు వ్యాపారం నిర్వహించుకుంటున్న



అసోసియన్ వారి విజ్ఞప్తి మేరకు మరో మూడేళ్లు లీజుకు ఇచ్చేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 5. బుధవారపేట నందు హిందూ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల కల్పన రూ.50 లక్షలు కేటాయించారు. 6. 41వ వార్డు సిద్ధార్థ హోమ్స్ వద్ద రూ.15 లక్షలతో మురుగు కాలువల నిర్మాణానికి టెండర్ పిలుచుటకు ఆమోదం తెలిపారు. 7. రాజ్‌విహార్ సమీపంలోని ఎల్లమ్మ గుడి నుండి బాపూజీ నగర్ వరకు హంద్రీ ఒడ్డున రహదారి నిర్మాణానికి రూ.50 లక్షలు కేటాయించారు. 8. పార్కుల నిర్వహణకు సంబంధించి కాలపరిమితి ముగిసిన కాంట్రాక్టర్ ద్వారా పనిచేస్తున్న 5 మంది సిబ్బందిని మరో నాలుగు నెలల పాటు, మరో 11 మందిని మూడు నెలల పాటు కాలపరిమితి పొడిగింపునకు అవసరమైన రూ.8.70 లక్షలు కేటాయింపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 9. చెక్‌పోస్ట్ నుండి ఎఫ్.సి.ఐ. కాలనీ, లేపాక్షి కాలనీల మీదుగా దిన్నెదేవరపాడు రహదారికి అనుసంధాన అయ్యే బిటి రహదారి విస్తరణ పనులను చేపట్టుటకు రూ.50 లక్షలు కేటాయించారు.

## చాయ్ మస్తీ కేఫ్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల ప్రతినిధి. మార్చి 13 .పల్లె వెలుగు.** నంద్యాల స్థానిక 18 వార్డు ఎన్జీవోఎస్ కాలనీలో బ్యాంక్ కోచింగ్ వెళ్లేదారిలో నూతనంగా రాచమల్ల సుస్మిల్ కుమార్ , యాలూరు రవీంద్ర ఏర్పాటుచేసిన చాయ్ మస్తీ కేఫ్ ను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు .ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ చాయ్ మస్తీ కేఫ్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ఇక్కడ నాణ్యమైన తక్కువ ధరలతో టీ తో పాటు స్నాక్స్ కూడా అందిస్తున్నారని తెలిపారు అలాగే వీరు అంచలంచలుగా ఎదుగుతూ మరిన్ని షాప్స్ ఓపెన్ చేసి మరికొందరికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు అలాగే నిర్వహకులుకు శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో రాచమల్ల మహేష్, పత్తి వెంకటేశ్వర్లు, టిడిపి సీనియర్ నాయకులు రాంపల్లి రాంరెడ్డి, బ్యాంకు విశ్రాంతి అధికారులు రామకృష్ణ, నాగన్న ,దస్తగిరి, పుల్లయ్య, విశ్రాంత వెటర్నరీ డైరెక్టర్ రమణయ్య, డివిఎస్ఆర్ కృష్ణారెడ్డి ,గోపాల్ రెడ్డి ,గుద్దేటి వెంకటేశ్వర్లు 20 వార్డు టిడిపి ఇన్చార్జి సుంకన్న, చందు చలపతి ,18 వ వార్డు టిడిపి ఇన్చార్జి తోటరామయ్య, తెలుగుదేశం అభిమానులు కార్యకర్తలు , నాయకులు తదితరులు పాల్గొన్నారు

## 8 వ జాబ్ మేళా ను ప్రారంభం

### -జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్




**నంద్యాల ప్రతినిధి. మార్చి 13 . .పల్లె వెలుగు.** గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ , యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో 8 వ సారి జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు .ఈ సందర్భంగా స్థానిక గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ , బొమ్మల సత్రం నందు శ్రీకాంత్ రెడ్డి , అన్సర్ అహ్మద్ , సుబ్బన్న , మస్తాన్ వలి, హుస్సేన్ , డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్స్ శశికళ , 36 వ వార్డు టిడిపి ఇంచార్జ్ మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు . 5 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొన్నాయని దాదాపు 230 కి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు . నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు . 20 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాలలో ఇవ్వాలనేదే తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు . ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రివర్యులు నారా లోకేష్ సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు అలాగే నాకు తెలిసిన హైదరాబాద్ కంపెనీస్ కూడా నంద్యాలకు తీసుకుని వచ్చి జాబ్ మేళా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు . అలాగే గత 7 సార్లు నిర్వహించిన జాబ్ మేళాలో 27 కంపెనీలు 1286 ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని అందులో 542 మంది ఉద్యోగాలు పొందారని తెలియజేశారు.

## యువత పోరు'కార్యక్రమం వలన జగన్మోహన్ రెడ్డికి ఒరిగింది ఏమీ లేదు తన స్థాయిని తానే తగ్గించుకున్నట్టుంది.

### మండల టిడిపి కన్వీనర్ దేశం సత్యనారాయణ రెడ్డి.

**గడివేముల పల్లె వెలుగు**.:నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలం మండల టిడిపి కన్వీనర్ ఈరోజు దేశం సత్యనారాయణరెడ్డి పోరుబాట వలన జగన్మోహన్ రెడ్డికి ఒరిగింది ఏమీ లేదు తన స్థాయిని స్థాయిని తగ్గించుకున్నట్టు ఉంది, గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ఉన్నప్పుడు విద్యార్థులకు ఫీజు మెంబర్స్ ఇచ్చిన ఘనత వారికే దక్కింది తప్ప మీరు గత ఐదు సంవత్సరాల పరిపాలన చేసినప్పటికీ కనీసం పింఛన్దారులకు ఇచ్చిన మాట ప్రకారం పింఛను ఇవ్వలేని పరిస్థితిలో ఉన్న అటువంటి మీ ప్రభుత్వాన్ని జనాలు ఎలా నమ్ముతారు సంవత్సరానికి ఒక్కసారి కేవలం 250 రు పెంచి జగన్మోహన్ రెడ్డి వృద్ధులను మోసం చేశారు, ఫీజు రిమెంబర్ ఇస్తామని చెప్పారు కానీ విద్యార్థులకు కేవలం మూడు సంవత్సరాలు ఇచ్చి మిగతా రెండు సంవత్సరాలు పంగనామం పెట్టారు అది గుర్తుకు రాలేదా, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మాట ప్రకారము పింఛన్దారులకు పాత బకాయిలతో కలుపుకుని మొత్తం 7000 రూపాయలు ఇచ్చిన ఘనత మన చంద్రబాబు నాయుడుకి మాత్రమే సాధ్యమైంది తప్ప మీరు పోరాట వలన విద్యార్థులకు మభ్యపెట్టి వారిని రోడ్లపై తీసుకువచ్చి వాళ్ళ భవిష్యత్తును నాశనం చేస్తున్నారు ఇది గుర్తుంచుకోండి జగన్మోహన్ రెడ్డి, గత ప్రభుత్వంలో చేసిన అప్పులను ఎన్డీఏ ప్రభుత్వము వాటిని ఆర్థిక ప్రణాళిక ప్రకారము సరిదిద్దుకొని ముందుకు సాగుతుంది అమరావతిలో పెట్టుబడుల కోసము ఇతర దేశాల నుంచి కంపెనీలు తీసుకువచ్చి అభివృద్ధి బాటలో ఆంధ్రప్రదేశ్ నడిపించడానికి కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి మంచితనాన్ని ఓర్వలేక మీరు ఇలాంటి పోరు బాటలు మహిళా బాటలు అని రోడ్డుకు ఎక్కడం తప్ప మీకు ఒరిగింది ఏమీ లేదు. నీకు ప్రతిపక్ష హోదా కావాలి అని అసెంబ్లీలో అడుగుతున్నావు ఆ ప్రతిపక్షపు హోదా ఎవరు ఇస్తారు ప్రజలు నిర్ణయిస్తారు అలాంటిది నీకు కేవలం 11 సీట్లకే పరిమితం చేసినారు అయినా నీకు గుర్తుకు రావట్లేదా ఈ ఆంధ్రప్రదేశ్లో ఇచ్చినటువంటి తీర్పు గుర్తులేదా నీకు ప్రతిపక్ష హోదా అనేది లేదు అది ఏమైనా బయట దొరుకుతుందా కొనుక్కోవడానికి ప్రజల తీర్పు ఎలా ఉంటుందో వారె



నిర్ణయిస్తారు. నువ్వు ఎంతసేపు ఉన్నా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం మీద బురదజల్లే ప్రయత్నాలు చేసే తప్ప నీకు వచ్చింది ఏమీ లేదు ఇప్పటికైనా ప్రజలు తీర్పును గౌరవించి విధంగా ఉండాలి తప్ప ఆ పోరు అని ప్రజలను మభ్య పెట్టే విధంగా చేయకూడదు అని మండల కన్వీనర్ దేశం సత్యనారాయణ రెడ్డి పత్రం ముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సంజీవరెడ్డి , దేశం రమణారెడ్డి, షఫీ, గౌండ రఫీ,దాసరి రాజు, బిలకలగూడూరు వలి,ఇబ్రహీం, సలాం,హమాలిహుస్సేన్,విజయకుమార్, టిడిపి నాయకులు కార్యకర్తలు,

## స్మశాన వాటికలోని ముళ్ల పొదలు, జమ్ము, పిచ్చి చెట్లను తొలగించండి.

### -సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్



**నంద్యాల ప్రతినిధి. మార్చి 13 . పల్లె వెలుగు.** నంద్యాల మండలం సిపిఎం పార్టీ బిల్లాలాపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ప్రజా చైతన్య యాత్ర లో సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి .రామచంద్రుడు, నంద్యాల మండల కార్యదర్శి వెన్న బాల వెంకట్, గ్రామ శాఖ కార్యదర్శి రత్నమయ్య, సభ్యులు రామయ్య , ఏలియా, రామకృష్ణ, సంజీవ రాయుడు, భాస్కర్ తో పాటు వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిల్లాలాపురం గ్రామ ప్రజలు తమ సమస్యలను సిపిఎం నాయకులు దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా గ్రామంలో బీసీ, ఎస్సీ కాలనీలోడ్రైనేజీ కాలువలు లేకపోవడం వల్ల రోడ్లపై మురుగునీరు ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని, బీసీ కాలనీలో సిమెంట్ రోడ్లు పాడైపోయిన పట్టించుకోవడంలేదని, పేదలకు ఇళ్ల స్థలాల కోసం అనేక సంవత్సరాల నుంచి అర్జీ చేస్తున్న ఇవ్వడం లేదనీ , ప్రధానంగా దళిత కాలనీలోని స్మశాన వాటికలో పొదలు, పిచ్చి చెట్లు, జమ్మూ ఎత్తుగా పెరిగిపోయి చనిపోయిన వారిని స్మశాన వాటికకు తీసుకుపోవడానికి కూడా ఇబ్బంది పడుతున్నామని దళితులు సిపిఎం నాయకుల దృష్టికి తెచ్చారు. అబ్దుల్లా స్వామి దర్గాదగ్గర డ్రైనేజీ కాలువలు, పైపులు లేకపోవడంతో రోడ్డు పైన నీళ్లు నిలబడి ప్రజలందరికీ ఇబ్బందిగా మారిందని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి టి, రమేష్ కుమార్ గారు మాట్లాడుతూ స్థానికంగా ప్రజా సమస్యలను తెలుసుకొని, పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు. బిల్లాలాపురం గ్రామంలో అనేక సంవత్సరాల నుండి దళిత స్మశాన స్థలంలో విపరీతంగా ముళ్ళ చెట్లు, జమ్మూ పెరిగిపోవడంతో దహన సంస్కారాలకు గుంతలు తీసుకోవడానికి కూడా ఇబ్బంది దళితులు ఇబ్బంది పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్మశాన వాటికల్లోని చెట్లను తొలగించి శుభ్రం చేయించాలని, ఉపాధి హామీ పథకం ద్వారా స్మశానం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, బీసీ కాలనీలో అధ్వానంగా తయారైన సిమెంట్ రోడ్లను బాగు చేయాలని, ఇళ్ల స్థలాల కోసం ఇబ్బంది పడుతున్న పేదలందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేయాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలన్నిటిని అమలు జరపాలని, రైతులకు ఇచ్చే పెట్టుబడి సహాయం వెంటనే ఇవ్వాలని కోరారు.

## టిడ్కో గృహాలలో మౌలిక వసతులు కల్పించి లబ్దిదారులకు అందించాలి





**నంద్యాల ప్రతినిధి. మార్చి 13 . పల్లె వెలుగు** నంద్యాల పట్టణంలోని ఎస్సార్ వి సి లో ఉన్న టిడ్కో గృహాలను సిపిఐ బృందం పరిశీలించడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి సుంకయ్య సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి నాగరాముడు ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు భూమని శ్రీనివాసులు తెలిపారు.అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని అయ్యలూరు మెట్ట .ఎస్ ఆర్ వి సి .వై ఎస్ ఆర్ నగర్ లో .పదివేల మందికి టిడ్కో గృహాలు 90 శాతం పూర్తి చేసి 10% పూర్తి చేయలేక లబ్దిదారులకు అంది వ్వడంలో ప్రభుత్వం మున్సిపల్ అధికారులు విఫలమైనారు .టిడ్కో గృహాలు మొదలు పెట్టి 10 సంవత్సరములు అయినా కూడా డీడీలు కట్టిన లబ్ధిదారులకు అందివ్వ లేక పోయినారు ఒక ఎస్ ఆర్ వి సి లో ఉన్న టిడ్కో గృహాలలో 3850 గృహాలు ఉంటే కేవలం 150 మంది మాత్రమే నివా సాలు ఉంటున్నారు వారు కూడా రాత్రి అయితే బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు ఆ ప్రాం తాన్ని మేము పరిశీలించేటప్పుడు అది అడవిని తలపించే విధంగా ముళ్ళ పొదల తో నిండి ఉంది అక్కడ డ్రైనేజీ కాలువలు లేవు మంచినీటి సౌకర్యం లేదు ఈ ప్రాంతమే ఇలా ఉంది అంటే ఇంకా వైయస్సార్ నగర్ అయ్యలూర్ లో ఇంకా ఘోరంగా టిడ్కో గృహాలు ఉన్నవి ఏది ఏమైనా గత టిడిపి ప్రభుత్వంలో మొదలుపెట్టిన టిడ్కో గృహాలను ఇప్పుడు వచ్చిన మంత్రి ఫారుక్ ఆ ప్రాం తాలను పరిశీలించి త్వరగా ప్రాంతాలలో మౌలిక వసతులు కల్పించి డిడిలు కట్టిన ప్రతి లబ్ధిదా రులకు అందివ్వాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రి స్వామి సిపిఐ నాయకులు సుబ్బరాయుడు చాంద్బాషా సాల మద్దిలేటి మద్దయ్య దానం పాల్గొ న్నారు.

## గురుకుల కళాశాల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న

### ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

### సబ్ కలెక్టర్, సంబంధిత వైద్యులతో మాట్లాడిన ఎమ్మెల్యే

### విద్యార్థులకు ఏ ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు చూసుకోవాలి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 13** ఎమ్మిగనూరు గురుకుల బాలికల కళాశాల విద్యార్థులు అస్వస్థకు గురై ఆసుపత్రికి చేరిన సంఘటన విషయం విధితమే. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి సంబంధిత వైద్యులతో, సబ్ కలెక్టర్ తో చరవాణి ద్వారా జరిగిన సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం విద్యార్థులు బాగున్నారని, ఎలాంటి ఇబ్బందులు లేవని, ఎండ వేడిమికి కారణమని ఎమ్మెల్యే కి అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వేసవి కాలం కారణంగా ఇంటర్మీడియట్ విద్యార్థులు జ్వరంతో ఇబ్బంది పడుతూ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నారని, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యార్థులకు చూసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. విద్యార్థులు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఎప్పటికప్పుడు తాగునీరు, ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం గురుకుల కళాశాల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. వైద్యులు కూడా ఎప్పటికప్పుడు అన్ని చర్యలు చేపడుతున్నారని తెలిపారు. కావున విద్యార్థులు తల్లిదండ్రులు ఎవరు కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదని సూచించారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ పెన్నులు పంపిణీ



**జూపాడుబంగ్లా ఫిబ్రవరి 14 పల్లె వెలుగు.** మండల పరిధిలోని తరిగొప్పుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 32 మంది విద్యార్థులకు తెలుగు యువత మండల అధ్యక్షుడు మందడి దొరబాబు రెడ్డి, టిడిపి యువ నాయకులు మద్దికుంట మహేష్ రెడ్డిలు విద్యార్థులకు పరీక్షలకు అవసరమయ్యే ప్యాడు, పెన్ను పెన్సిల్, అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించి గ్రామానికి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారన్నారు. ప్రతి ఒక్కరూ కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి మంచి మార్కులు సాధించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్ శర్మ, లక్ష్మన్న, ప్రాథమిక పాఠశాల విద్య కమిటీ చైర్మన్ నాగార్జున, ఫీల్డ్ అసిస్టెంట్ తిరుపతయ్య, ఉపాధ్యాయులు, లక్ష్మీనారాయణ,విజయలక్ష్మి, కృష్ణకుమారి,జ్ఞానేశ్వరి, శ్రీనివాసులు,శివన్న తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల సలహాలను పరిగణలోకి తీసుకుంటాం

## కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి యస్.రవీంద్రబాబు

**కర్నూలు పల్లె వెలుగు**.. రాజకీయ పార్టీలు తెలిపే సలహా సూచనలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కర్నూలు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు తెలిపారు. గురువారం నగరపాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతినెల మొదటి వారంలో రాజకీయ ప్రతినిధుల సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇచ్చే సలహా సూచనలు, అభ్యంతరాలను పరిశీలించి, ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

కాగా సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పలు సమస్యలను లేవనెత్తారు. జోహరపురం సమీపంలోని ఇందిరమ్మ కాలనీలో పోలింగ్ కేంద్రం లేక, జోహరపురం 257, 258వ పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు వెళ్ళాల్సి వస్తుందని, వారిని దృష్టిలో ఉంచుకుని ఇందిరమ్మ కాలనీలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని తెలుగుదేశం పార్టీ, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, సిపియం , ఇతర పార్టీల ప్రతినిధులు ఆర్వో దృష్టికి తీసుకొచ్చారు. ఓటర్ల జాబితాలో చిరునామా, నగరపాలక ఇంటి నెంబర్లు కొత్తవి గందరగోళంగా ఉందని ప్రతినిధులు ఆర్వో దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఇ.వెంకటలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ డబ్ల్యూ.ధనుంజయ్, సూపరింటెండెంట్ సుబ్బన్న,



తదితరులు పాల్గొన్నారు.



# నూనెపల్లె రైల్వే అండర్పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి

## -కాలువలను శుభ్రం చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలి -సిపిఎం డిమాండ్

**నంద్యాల ప్రతినిధి. మార్చి 13 . పల్లె వెలుగు** నంద్యాల పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా చైతన్య యాత్ర ప్రారంభ రోజు సిపిఎం కార్యాలయం నుండి ఏకలవ్య నగర్, హరిజన పేట, కొలిమిపేట, నివర్తి నగర్ లో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ పాదయాత్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వారి ద్వారా తెలుసుకుంటూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే ప్రధాన ఉద్దేశమని ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి నరసింహ, కే మహమ్మద్ గౌస్, పార్టీ సీనియర్ నాయకులు తోట మద్దులు, పార్టీ జిల్లా నాయకులు ఎం రమేష్ నాయక్,వీరితో పాటు పార్టీ నాయకులు రామరాజు, వీరసేన, సిపిఎం కార్యకర్తలు ఆంజనేయులు, రానా, సందీప్,హరి, శ్రీనివాసులు, లతోపాటు మరో 30 మంది పాల్గొనడం జరిగింది.అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి నరసింహులు, సిపిఎం సీనియర్ నాయకులు తోటమద్దులు మాట్లాడుతూ ఏకలవ్య నగర్ లో ఉంటున్న కార్మికులకు పట్టణంలో బుట్టలు అమ్ముతున్న సరైన కూలి రావడంలేదని, బ్రతుకు భారమైందని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని, ముఖ్యంగా ప్లాస్టిక్ వస్తువులు వచ్చిన తర్వాత బట్టలు కొనుక్కునే వారే కరువయ్యారని కావున పట్టణంలో ఉపాధి పనిని ఏర్పాటు చేస్తే బాగుంటుందని కోరారు. అదేవిధంగా హరిజన పేటలో నెలల తరబడి కాలువలను శుభ్రం చేయడం లేదని కాలువల లో నిలిచి ఉన్న నీటిపై దోమలు విలయతాండవం చేసి ఇళ్లలోకి చొరబడి తినే వస్తువుల పైన వాలి అనేక రోగాలకు గురవుతున్నామని, కనీసం రెండు రోజులకొక్కసారైనా కాలువ శుభ్రం చేసే విధంగా చూడాలని, అధికారులు పట్టించుకోవడం లేదని, ప్రజా ప్రతినిధి ఎవరు కన్నెత్తి చూడడం లేదని ఎన్నికల సమయంలో గుర్తు వస్తాము తర్వాత పూర్తిగా మమ్మల్ని మర్చిపోయి మా జీవితాలతో చెలగాటమాడుతున్నారని, దోమలపై దండయాత్ర అంటూనే ఫాగింగ్ ఇంతవరకు ఒక్కసారి కూడా చేయలేదని విన్నవించారని అన్నారు. నూనెపల్లె రైల్వే అండర్ బ్రిడ్జిని ఏర్పాటు చేస్తే ఇక్కడున్న మనుషులకు పశువులకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని, అవతలికి దాటకుండా రైల్వే అధికారులు కమ్మీలను అడ్డుకట్ట వేయడం ద్వారా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెంటనే ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే మంత్రి ఫరూక్ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని వేలాదిమంది నిత్యం ఆళ్లగడ్డ, కోవెలకుంట్ల, గిద్దలూరు నుంచి చుట్టుపక్కల గ్రామాల నుంచి నంద్యాలకు వస్తున్నారని నిత్యం వేలాది మందితో నూనెపల్లి రద్దీగా ఉంటుందని ఈ బ్రిడ్జి ఏర్పాటు చేయడం ద్వారా అనేకమంది లబ్ధి పొందుతారని, పశువులు మేతకు అవతలికి వెళ్లేందుకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని, ఈ గేటు వేయడం ద్వారా పశువులు, మనుషులు రైలు కింద ఇప్పటికే మృతి చెందిన ఘటనలు చాలా ఉన్నాయని కావున




వెంటనే రైల్వే అధికారులతో చర్చించి రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మహిళలందరికీ ఇంట్లో ఎంత మంది ఉంటే అంతమందికి నెలకు 1500 ఇస్తామన్న హామీని,ఉచిత బస్సు ప్రయాణ హామీని నెరవేర్చాలని ఇంట్లో ఎంతమంది చిన్నపిల్లలు ఉంటే వారందరికీ తల్లికి వందనం అమలు చేయాలని, ఒక సంవత్సరం అందర్నీ మభ్యపెట్టే ప్రయత్నం చేశారని అన్నారు. ఎండాకాలం లో ఇంట్లో ఫ్యాన్ వేసుకోవాలంటే కరెంటు చార్జీలు పెరగడం వలన భయాందోళనకు గురవుతున్నామని, గతంలో 200/- వస్తే 500/- రూపాయలు బిల్లు వచ్చేలా పెరగడం వలన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక పోయిందని అన్నారు లి. ప్రజల్లో తిరుగుబాటు సంవత్సరం కాకముందే మొదలైందని కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఇప్పుడు నెరవేరుస్తాం అప్పుడు నెరవేరుస్తామని కాలం వెళ్లబుచ్చుతుందని, ఇప్పటికైనా కళ్ళు తెరుచుకోకపోతే ప్రజల తిరుగుబాటుతో కూటమి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

# వెబ్ డిజైనింగ్ మరియు డెవలప్మెంట్ పై అవగాహన




**నంద్యాల ప్రతినిధి. మార్చి 13 . పల్లె వెలుగు** నంద్యాల శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, డేటా సైన్స్ విభాగము మరియు ఐఐసీ ఆధ్వర్యంలో వెబ్ డిజైనింగ్ మరియు డెవలప్మెంట్ పై అవగాహన సదస్సును బండి ఆత్మకూర్ ఏపీ మోడల్ స్కూల్ నందు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం వి సుబ్రహ్మణ్యం తెలిపారు.ప్రస్తుతం ఉన్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకొని సాఫ్ట్ వేర్ రంగంలో రాణించాలని తెలిపారు. వెబ్ సైట్ రూపకల్పన, యూజర్ అనుభవం పై దృష్టి సారించి వెబ్ అప్లికేషన్ ల పనితీరును ప్రోగ్రామింగ్ మరియు కోడింగ్ ద్వారా నిర్మించవచ్చని తెలిపారు. హెచ్ టి ఎమ్ ఎల్, సిఎస్ఎస్ మరియు జావా స్క్రిప్ట్ వంటి కోడింగ్ భాషలను ఉపయోగించి వెబ్ సైట్ లను రూపొందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డేటా సైన్స్ విభాగంలో మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కోడింగ్ పై అవగాహన కల్పించారు. వెబ్ సైట్ నుండి డౌన్లోడ్ చేయడం, ఫొటోస్ అప్లోడ్ చేయడం వంటి వాటిని స్థానిక విద్యార్థులచే చేయించారు. ఈ కార్యక్రమం లో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అబ్దుర్ రఫీ, ఉపాధ్యాయులు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సాదియా ఫాతిమా, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నాగరాజు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తకు అండగా నేనుంటా మేకపాటి. అభినవ్ రెడ్డి




**ఉదయగిరి మార్చి 13 పల్లె వెలుగు :** ఉదయగిరి నియోజకవర్గం లో వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు అన్ని విధాల తాను అండగా ఉంటానని నిన్న నెల్లూరు కలెక్టరేట్ ఎదుట జరిగిన ఉదయగిరి నియోజకవర్గం నుండి యువత పోరు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు.. మరియు 8 మండలాల్లో వైఎస్ఆర్సిపి 15వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిపిన ప్రతి కార్యకర్తకు నాయకునికి అన్ని విధాల తాను పార్టీ అండగా ఉంటుందని రాబోవు రోజులు మనవేని ఏ కార్యకర్త కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదని అన్నారు.. మోసపు హామీలతో అధికారులు వచ్చిన కూటమి ప్రభుత్వం ఆ హామీలను అమలు చేయక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై నిరంతరం బురద జల్లడం పనిగా పెట్టుకున్నది. మన పార్టీ పుట్టిందే పోరాటాల నుంచి మన నాయకుడికి పోరాటాలు కొత్త కావు కార్యకర్తలకు నాయకులకు కొత్తకాదని స్పష్టం చేశారు మును ముందు మంచి రోజులు వస్తాయని ఆశ భావం వ్యక్తం చేశారు.. అన్నివేళలా అటు రాజగోపాల్ రెడ్డి ఇటు నేను అన్ని వేళల అందుబాటులో ఉంటామని స్పష్టం చేశారు.

# యువత పోరు .. దద్దరిల్లిన నెల్లూరు..

**ఉదయగిరి మార్చి 13 పల్లె వెలుగు** మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు.. అంతకుముందు వి ఆర్ సి సెంటర్ లో ఉన్న



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడినుండి భారీగా తరలి వచ్చిన విద్యార్థులు తల్లిదండ్రులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగాల కార్యకర్తలు నాయకులు కూటమి ప్రభుత్వ మోసపూరిత వైఖరి పై నినాదాలతో హోరెత్తించారు. అనంతరం ర్యాలీగా కలెక్టరేట్ కు చేరుకున్నారు. తదనంతరం జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ నిరంకుశ వైఖరితో విద్యార్థులు నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారని సకాలంలో ఫీజులు చెల్లించక విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి ఎంతో ఉన్నతంగా ఆలోచించి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్మెంట్ ఆయన చనిపోయిన తర్వాత పాలించిన ప్రభుత్వాలు పూర్తిగా నిర్వీరం చేస్తే తరువాత అధికారంలో వచ్చిన ఆయన తనయుడు ఇంకొంచెం మిన్నగా ఆ పథకానికి మెరుగులు దిద్ది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తే , కూటమి ప్రభుత్వం యువతకు 3000 చొప్పున నిరుద్యోగ భృతి 20 లక్షల ఉద్యోగాలు అని నమ్మించి మోసం చేస్తే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ప్రభుత్వం మెడలు వంచి ఇచ్చిన హామీలు నెరవేరలా చేస్తామని ఆయన చెప్పారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , మేకపాటి రాజగోపాల్ రెడ్డి, నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, బియ్యపు మధుసూదన్




యాదవ్, ఆనం విజయకుమార్ రెడ్డి, కిలివేటి .సంజీవయ్య, నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, మేరుగా మురళి మరియు కార్పొరేటర్లు జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు విద్యార్థి విభాగాల అధ్యక్షులు నాయకులు , కార్యకర్తలు వేలాదిగా పాల్గొన్నారు..

**రాజగోపాల్ రెడ్డి పిలుపుమేరకు..** ఉదయగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి పిలుపుమేరకు నెల్లూరు కలెక్టరేట్ వద్ద యువత పోరు కార్యక్రమానికి నియోజవర్గంలో ఉన్న అన్ని మండలాల నుంచి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు విద్యార్థులు తల్లిదండ్రులు భారీ ఎత్తున పాల్గొన్నారు...

# రబీ పంట నమోదు వివరాలు సరిచూసుకోండి.



**బేతంచెర్ల మార్చి 13 పల్లె వెలుగు** ఈ రబీ సీజన్లో నమోదైన పంట వివరాలను ప్రతి రైతు సేవ కేంద్రం లో ఉంచడం జరిగిందని , రబీ సీజన్ లో పంట వేసిన రైతులు తమ పంట వివరాలను సరి చూసుకుని ఏవైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే సంబంధిత రైతు సేవ సిబ్బంది కి తెలియజస్తే వెంటనే సరిచేస్తారని బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్ కుమార్ గురువారం తెలిపారు. గోరుమాంకొండ అగ్రికల్చర్ అసిస్టెంట్ సురేష్ , గూటుపల్లె హార్టికల్చర్ అసిస్టెంట్ రాజు నాయక్, రంగాపురం అగ్రికల్చర్ అసిస్టెంట్ భారతి , వైష్ణవి రైతు సేవా కేంద్రాల్లో పంట నమోదు జాబితాను ప్రదర్శించి రైతులకు తెలియజేశారు.

# అభివృద్ధి పనుల్లో జాప్యం వద్దు.

## క్షేత్ర స్థాయి పర్యటనలు చేసి ఖచ్చితమైన నివేదికలు పంపండి. -జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి




**కడప- చీఫ్ బ్యూరో మార్చి, 13:-పల్లె వెలుగు** నంది పత్రికజిల్లాలో వేల కోట్ల రూపాయల తో అభివృద్ధి పనులు జరుగుతున్నవని అందుకు సంబంధించి పనుల అనుమతులను జాప్యం చేయక సంబంధిత అధికారులు మంజూరుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్ లో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు, రెవెన్యూ సదస్సులు, గ్రామ సభలు, పౌర సరఫరాల పంపిణీ తదితరులపై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో కలసి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ జిల్లాలో వేల కోట్ల రూపాయల తో అభివృద్ధి పనులు జరుగుతున్నవని వాటికి సంబంధించి అనుమతులు మంజూరు చేయడంలో అధికారులు ఎలాంటి జాప్యానికి తావివ్వక వెంటనే దరకాస్తును పరిశీలించి నియమనిబంధనలను పాటిస్తూ, జాగ్రత్తగా, పారదర్శకంగా మంజూరుకు వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. సంబంధిత తహసీల్దార్ వద్దకు వచ్చిన దరకాస్తును 2 రోజుల్లో క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత ఆర్డీవో లకు పంపాలని, వారు 24 గంటల్లో పరిశీలించి నివేదిక తయారు చేసి ప్రతిపాదనలు పంపాలని అన్నారు. సకాలంలో అనుమతులు ఇవ్వక జాప్యం చేసి అక్రమ మైనింగ్ కు ఆస్కారం ఇవ్వవద్దన్నారు. అలాగే వచ్చిన దరకాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అవునా? లేదా కాదా? అన్న విషయాన్ని దరకాస్తుకు క్లుప్తంగా సమాధానం ఇవ్వాలని అన్నారు. గ్రామస్తులు, ప్రజలు, మరి ఎవరైనా పనులలో అభ్యంతరాలు చేస్తే వారితో మాట్లాడి లోటుపాట్లను, సమస్యలను పరిష్కరించాలని అన్నారు. రెవెన్యూ సదస్సులు, గ్రామ సభల్లో వచ్చిన దరకాస్తులకు వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. భూ సమస్యల పై వచ్చిన దరకాస్తులపై క్షేత్ర స్థాయి కి స్వయంగా వెళ్లి ముందుగా అది ప్రభుత్వ భూమి లేక ప్రైవేటు భూమియా గుర్తించి, ఎంత విస్తీర్ణంలో ఉందని తదితరుల వివరాలు క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఇతర సమస్యల పై వచ్చిన దరకాస్తులను కూడా అధికారులు దరకాస్తుదారుని వద్దకే వెళ్లి వారితో స్వయంగా మాట్లాడి వివరాలు తెలుసుకొని పారదర్శకంగా, దరకాస్తుదారుడు సంతృప్తి చెందేలా సామాధానపరచాలని అన్నారు. వారి నుండి మంచి స్పందనను పొంది తెలపాలన్నారు. అధికారులు తరచూ క్షేత్ర స్థాయి పర్యటనలు చేసి ప్రజల వద్ద నుండి మంచి స్పందనతో ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని రావాలన్నారు. జిల్లాలో పౌర సరఫరాల అంశంలో వంట గ్యాస్ పంపిణీ, నిత్యావసర వస్తువుల పంపిణీ, తుకాల వ్యత్యాసం, వస్తువుల లోడింగ్, అన్లోడింగ్, స్టాక్ వెరైఫికేషన్, తరచు తనిఖీలు తదితరులపై వివరాలు అడిగి తెలుసుకుని తగు సూచనలు, ఆదేశాలను జారీచేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, కడప,బద్వేలు, పులివెందుల, జమ్మల మడుగు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, చంద్రమోహన్, చిన్నయ్య, సాయిశ్రీ, మైన్స్ శాఖ డిడి సూర్యచంద్రరావు, ఇరిగేషన్ ఎస్ ఈ వెంకట్రామయ్య, తహసీల్దార్ లు పాల్గొన్నారు.

# కౌలు రైతు సంఘం మహా ధర్నా కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శి వై.వి. సుదర్శన్ రెడ్డి పిలుపు



**పల్లె వెలుగు మార్చి :13** ఈనెల 17న కౌలు రైతు సంఘం మహాధర్మా.... కౌలు రైతు సంఘం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వై.వి. సుదర్శన్ రెడ్డి పిలుపు కౌలు రైతులకు సమగ్రమైన కౌలు రైతు చట్టాన్ని తీసుకురావాలని, కూటమి ప్రభుత్వం ఎన్నికలలోకి రాకముందు ప్రచారంలోఉపాదంపుడు ఉపన్యాసాలు చేసి కౌలు రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చుకోలేక విఫలమైన సందర్భంగా ఈ ధర్నాను అన్ని కలెక్టర్ ఆఫీసుల వద్ద కొనసాగిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు, 17వ తారీఖున జరిగే ధర్నాకు రైతులు కౌలు రైతులను సమీకరించి ధర్నాను విజయవంతం చేసే దిశగా తీసుకుపోవాలని ఆయన పిలుపునిచ్చారు, ముఖ్యంగా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి కౌలు రైతుకు నెలకు పదివేల రూపాయల పెన్షన్ ప్రకటించాలని, దేవాదాయ, ధర్మాదాయ, ఇనాం, భూములను సాగు చేస్తున్న రైతులను కూడా కౌలు రైతులుగా గుర్తించాలని ఆయన పేర్కొన్నారు

# డోన్ లో ప్రపంచ వినియోగదారుల దినోత్సవ వారోత్సవములు

**డోన్ పల్లె వెలుగు మార్చి 13** ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ వారోత్సవాలలో భాగంగా డోన్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంతియాజ్ భాష, పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ శరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కులు పరిరక్షణపై ముద్రించిన కరపత్రములను విడుదల గావించడం జరిగినది.ఈ కార్యక్రమానికి బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు విజయభాస్కర్, బిఎస్ఎఫ్ నాయకులు శివ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డోన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుడు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు బిల్లు అడిగి తీసుకోవాలని అన్యాయానికి గురైనప్పుడు కన్స్యూమర్ కోర్టు ద్వారా తగిన న్యాయం పొందుతారని ప్రతి ఒక్కరూ బిల్లు అడిగి తీసుకోవడం వినియోగదారుని హక్కు అని ఆయన తెలియజేశారు. మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల దినోత్సవం అందులో భాగంగా వినియోగదారుల రక్షణ హక్కులపై రాష్ట్ర క్యాప్కో ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ ఈమెయిల్ దాసరి ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణ ఆధ్వర్యంలో వేలాది పుస్తకములను రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేయాలని వారు పంపించిన పుస్తకములను డోన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ద్వారా ఆవిష్కరించి ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రభుత్వ అధికారులకు ఇవ్వాలని వారు సూచించారని వారి సూచనల మేరకు 2019 వినియోగదారుల రక్షణ చట్టం పుస్తకాలను అధికారుల ద్వారా ఆవిష్కరించి




వినియోగదారులకు పంపిణీ చేస్తున్నామని ఆయన తెలియజేశారు.

# బేతంచెర్ల 3 వ సచివాలయం అధికారికి వినతిపత్రం అందజేత.



**బేతంచెర్ల మార్చి 13 పల్లె వెలుగు** స్థానిక పట్టణంలోని 11, 12, 13 వార్డులలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ఈ మూడు వార్డులలో పర్యటించిన సందర్భంగా, ప్రజలనుండి వచ్చిన సమస్యలను గురువారం నాడుబేతంచెర్ల పట్టణంలోగల 3 వ సచివాలయంలో సిపిఎం పార్టీ బృందంగావెళ్లి ,సచివాలయం దగ్గర సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వైబి వెంకటేశ్వర్లు, సచివాలయం అధికారి రవితేజకు ప్రజా సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మూడు వార్డులలో పర్యటించిన సందర్భంగా కాలువలలో ఎక్కడికక్కడ చెత్తతో పేరుకుపోయి దుర్వాసనతో వచ్చే పరిస్థితి ఆ కాలనీలలో ఏర్పడిందని వారు అన్నారు. అదేవిధంగా కరెంట్ ఐరన్ స్తంభాలను తొలగించాలని ప్రభుత్వాలు చెపుతున్న,పట్టణంలో మాత్రం ఐరన్ స్తంభాలు అలాగే ఉన్నాయని, వాటివల్ల కాలనీవాసులకు వర్షాకాలంలో విద్యుత్తు ప్రమాదానికి గురయ్యే పరిస్థితి ఉందని వారు అన్నారు. అర్హులైన వారికి వితంతు పింఛన్లు రావడంలేదని, ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు మోహన్, టింగు, వెంకటరమణ, యువరాజు,చిన్న నరసింహ,చిన్న వెంకటేశ్వర్లు ఆ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గృహనిర్మాణాలకు ముందుకు రావాలి

**కొత్తపల్లి: పల్లె వెలుగు** మండలంలోని గృహనిర్మాణాలు చేసేకొనేందుకు లబ్ధిదారులు ముందుకు రావాలని ఎంపీడీఓ మేరి, హౌసింగ్ ఇన్చార్జ్ ఏఈ పాండురంగ నాయక్లు గురువారం తెలిపారు.గతంలో గృహాలు నిర్మించుకొనేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.1.80లక్షలను కేటాయించడంతో లబ్ధిదారులు ఎవ్వరు గృహనిర్మాణాలు చేసుకొనేందుకు రాలేదని చెప్పారు.మెటిరియల్ ఖర్చు, కూలీల వ్యయాలు పేరగడం, సిమెంట్, ఇనుము, ఇతర వ్యయాలు పెరిగి లబ్ధిదారులకు ఇబ్బందులు పేరగడంతో ఎవ్వరు నిర్మాణాలు చేసుకొవడం లేదని తెలిపారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం రూ.1.80లక్షలతో పాటు ఎస్సీలకు రూ.50వేలు, బీసీలకు రూ.50వేలు, ఎస్టీలకు రూ.75వేలు, ఎస్టీజాబితాలో చెంచులకు రూ.1లక్షలను పెంచిందని వివరించారు. కాబట్టీ ఈ అవకాశాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని వెల్లడించారు



**పల్లె వెలుగు పత్రిక ప్రతినిధి మార్చి :13** శ్రీ అవధూత కాశిరెడ్డి నాయన ఆశ్రమ పరిరక్షణలో భాగంగా ఈరోజు శ్రీ అచలానంద పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విరజానంద స్వామి వారు మరియు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీమతి పురందేశ్వరి గారి సారథ్యంలో కేంద్ర అటవీ శాఖ మంత్రి శ్రీ భూపేంద్ర యాదవ్ గారిని కలిసి జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి.. ఇంచార్జ్ భూపేష్ రెడ్డి..బద్వేల్ నియోజకవర్గ యువ నాయకులు రితీష్ రెడ్డి.. ప్రొద్దుటూరు నియోజకవర్గ యువ నాయకులు భూమిరెడ్డి సూర్య ప్రతాపరెడ్డి వినతి పత్రం అందజేశారు. తక్షణమే కేంద్ర అటవీ శాఖ మంత్రి శ్రీ భూపేంద్ర యాదవ్ గారు స్పందించి సమస్యను పరిష్కరించవలసినదిగా ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగినది.

## సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన విజయవంతం చేయాలి కలెక్టర్ చదలవాడ నాగరాణి





**తణుకు: చీఫ్ బ్యూరో మార్చి 13, పల్లె వెలుగు** ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను ఎటువంటి పొరపాట్లకు తావులేని విధంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు మార్చి 15వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తణుకు పట్టణంలో పర్యటించి పలు కార్యక్రమాలలో పాల్గొననున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లపై స్థానిక మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు సంబంధించిన పనులుపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించి పలు సూచనలు జారీ చేశారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలన్నారు. ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమాలలో అధికారులకు అప్పచెప్పిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన మొదలుకొని పూర్తి అయ్యేవరకు ఎటువంటి పొరపాట్లు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేయాలని పోలీస్ శాఖ అధికారులకు సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో జరిగే సమావేశంలో ముఖ్యమంత్రి అడిగే ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పేలా పూర్తి సమాచారంతో అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున హెలిప్యాడ్, ప్రజా వేదిక, ఎన్టీఆర్ పార్క్ వద్ద త్రాగునీరు ఇబ్బంది లేకుండా చూడాలని, శానిటేషన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయా శాఖ అధికారులును ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన అంతా ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు, సిబ్బంది అందరూ సమన్వయంతో కలిసి పని చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సంపత్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, రాజమండ్రి ఆర్డిఎంఏ నాగ నరసింహారావు, తొలుత ముఖ్యమంత్రి సెక్యూరిటీ అధికారులతో కలిసి పాలిటెక్నిక్ కళాశాలలో హెలీ ప్యాడ్, ఎల్ వన్, ఎల్ టు గ్యాలరీ ఏర్పాటు, జడ్పీ హైస్కూల్లో ప్రజా వేదిక, ఎన్టీఆర్ పార్క్ జ్యూయల్ హోమ్ ప్రాంతాలను పరిశీలించి ఆదేశాలను జారీ చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా అడిషనల్ ఎస్పి వి. భీమారావు, ఆర్డీవోలు ఖతీబ్ కౌసర్ భానో, దాసిరాజు, కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు

## ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు



**బనగానపల్లె మార్చి 13 పల్లె వెలుగు** సంకృతంలో ఉన్న రామాయణ మహాకావ్యాన్ని ప్రజలందరికీ అర్థమయ్యేలా సంస్కృతం నుండి తెలుగులోకి అనువాదించిన తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్లమాంబ 585 వ జయంతి వేడుకలను బనగానపల్లెలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుమ్మరి శాలివాహన సంఘం సభ్యులు మాట్లాడుతూ కవయిత్రి మొల్ల తెలుగు భాషను సులభంగా అర్థం చేసుకునేలా, సులభంగా చదువుకునేలా రామాయణ మహాకావ్యాన్ని ఏడు ఖండాలుగా విభజించి అనువాదించింది కవయిత్రి మొల్లమాంబ అంతటి గొప్ప సాధ్వి కవయిత్రి మొల్లమాంబ జయంతి ఈరోజు కావడం విశేషం అన్నారు.ఈ కార్యక్రమంలో రాజేశ్వరి లక్ష్మిప్రసన్న లక్ష్మి సరోజ శ్వేతా లక్ష్మీ మని ప్రసన్న బాబాయ్య సురేష్ శివరాం నాగరాజు సుబ్బయ్య సొంగల రవి, రామసుబ్బయ్య మద్దిలేటి మనోహర్ రవి నాగరాజు శేసయ్య నరేంద్ర సుబ్బసాయి వెంకటసాయి

## ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి




**రుద్రవరం ప్రతినిధి మార్చి 13 పల్లె వెలుగు** ఆదర్శ పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు నోటిఫికేషన్ వెలువడింది అని ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 17 నుంచి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభంకానుంది. ఎంపీసీ, బై.పి.సీ, సి. ఈ. సి, ఏం. ఈ. సి గ్రూపులు కలవు అని అన్నారు. అన్ని గ్రూప్ లి కలిసి 160 సీట్లు ఉన్నాయి అని అన్నారు.పదో తరగతి పరీక్షలు మరియు చదువుతున్నవారు అర్హులు. ఓసి బి.సి ,ఈ బి సి వాళ్లు 200 రూపాయలు ,ఎస్సీ ఎస్టీ వాళ్లు 150 రూపాయలు ఆన్లైన్లో చెల్లించి,దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.మే 22 లోపు తప్పకుండా దరఖాస్తు చేసుకోగలరు. ప్రస్తుతం పదోతరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. పదోతరగతి మార్కుల మెరిట్, రిజర్వేషన్లు, ధ్రువపత్రాల పరిశీలన ఆధారంగా ఎంపికచేస్తారు. విద్యార్థులు నిర్ణీత తేదీ నుంచి ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించి, దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర్ రావు సూచించారు. ఇందులో సీట్లు పొందినవారికి ఉచిత విద్య అందిస్తారు.మరియు ఇంగ్లిష్ మీడియంలో ఇంటర్ విద్య బోధిస్తారు. ధరకాస్తు చేసిన ఫామ్ నీ స్కూల్ నందు ఇవ్వగలరు. వివరములకి ప్రిన్సిపాల్ నీ 9849215838 సంప్రదించగలరు.

## ఈ నెల 15 వ తేదీన తణుకులో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

### ఈ నెల థీమ్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం - పునర్వినియోగ వస్తువుల ప్రోత్సాహకం .. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం: చీఫ్ బ్యూరో మార్చి 13, పల్లె వెలుగు** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి నెలా మూడో శనివారంను "స్వచ్ఛ ఆంధ్ర" దినోత్సవంగా ప్రకటించి ప్రతి నెల ఒక్కొక్క జిల్లాను ఎంపిక చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. దీనిలో భాగంగా మార్చి 15న పశ్చిమగోదావరి జిల్లా తణుకు పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పారిశుధ్యం, పరిశుభ్రతను పెంపొందించేందుకు "స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" ప్రోగ్రాం కోసం కార్యాచరణ మార్గదర్శకాలు విడుదల చేసి ప్రతినెల నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర సూచికల ఆధారంగా పారిశుద్ధ్య చర్యలను సమర్థవంతంగా అమలు చేయడం, పర్యవేక్షించడం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని బహుళ శాఖల సమన్వయంతో అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీ రాజ్, అటవీ, పర్యావరణ, విద్యా, ఆరోగ్య, రవాణా, సంక్షేమ శాఖలు సహా కీలక ప్రభుత్వ విభాగాలు భాగస్వాములుగా చేపట్టడం జరిగిందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం కింద పట్టణాలు, గ్రామాలు, పారిశ్రామిక, వాణిజ్య ప్రాంతాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, సంక్షేమ హాస్టళ్ళు, అంగన్వాడీలు, మార్కెట్లు, రైలు, బస్ స్టేషన్లు, జాతీయ రహదారులు, టెక్స్టైల్, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుచున్నదన్నారు. ఇందులో భాగంగా జిల్లాల నోడల్ అధికారిగా సిపిఓ వ్యవహరిస్తారన్నారు. ఈ నెల స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పశ్చిమ గోదావరి జిల్లా, తణుకు పట్టణంలో "సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం – పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించండి" అనే థీమ్‌తో నిర్వహించడం జరగనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.



## గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఆర్థిక సాయం

### ఏప్రిల్ 31వ తేదీ లోపు గృహ నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి హౌసింగ్ ఏఈ షఫీహుల్ల



**మహానంది మార్చి 13 పల్లె వెలుగు** - గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఆర్థిక సాయం గురించి తెలియజేయాలని హౌసింగ్ ఏఈ షఫీహుల్ల పేర్కొన్నారు.మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మహబూబ్ దౌల ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,పంచాయతీ సెక్రెటరీలకు సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వంలో ఆగిపోయిన ఇంటి నిర్మాణాలకు బీసీ,ఎస్సీ రూ. 50,000 ఆర్థిక సాయం,ఎస్టీలకు రూ.75000,గిరిజనులకు రూ.1,00,000 రూపాయలు ప్రస్తుత ప్రభుత్వం గృహ నిర్మాణదారులకు అందజేయనున్నట్లు తెలిపారు.ఏప్రిల్ 31వ తేదీ లోపు గృహ నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పాల బండ లాగుడు ఎద్దుల పందెం పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య.



**నందికొట్కూరు మార్చి 13పల్లె వెలుగు** నందికొట్కూరు మండల పరిధిలోని కొణిదెల గ్రామంలో గురువారం శ్రీశ్రీ మత్కానిదేల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవ సందర్భంగా గ్రామ రైతు సంఘం కమిటీ మరియు సర్పంచ్ కొంగర నవీన్, ఆలయ ధర్మకర్త కమిటీ చైర్మన్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పాల బండ లాగుడు ఎద్దుల పందాల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గిత్త జయ సూర్య హాజరై బండలాగుడు ఎద్దుల పందాల పోటీలను ప్రారంభించారు. ఎద్దుల పందాల పోటీలను తిలకించడానికి వివిధ గ్రామాల నుంచి రైతులు ప్రజలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు టిడిపి పగిడాల మండల నాయకులు పలుచాని మహేశ్వర్ రెడ్డి, పగడం సోమశేఖర్, రత్నం రాజు, బండి రంగస్వామి, సాలే మహేశ్వర, సన్నీ వినీల్, సిపిఎం రాజు, బాలస్వామి, దావీదు, శేఖర్, స్వాములు, సిద్దయ్య ఆచారి, మరియు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నాగబాబు, బీద రవిచంద్ర సహా ఎమ్మెల్సీలుగా ఐదుగురు ఏకగ్రీవం

ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఐదు నామినేషన్లు మాత్రమే దాఖలు కావడంతో ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ఈరోజు సాయంత్రంతో ముగిసింది. టీడీపీ నుండి ముగ్గురు, జనసేన, బీజేపీ నుండి ఒక్కొక్కరు చొప్పున నామినేషన్లు దాఖలు చేశారు.

ఏకగ్రీవం కావడంతో జనసేన తరఫున నామినేషన్ దాఖలు చేసిన కొణిదెల నాగేంద్రరావు (నాగబాబు), బీద రవిచంద్ర (టీడీపీ), బి. తిరుమల నాయుడు (టీడీపీ), కావలి గ్రీష్మ (టీడీపీ), సోము వీర్రాజు (బీజేపీ) ఏకగ్రీవమైనట్లు రిటర్నింగ్ అధికారి ఆర్. వనితారావు వెల్లడించారు. అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందించారు.

## రేపు ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవం

### ప్రధానార్చకులు వేణుగోపాలస్వామి



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 13 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో ఈ ఎడాది శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ప్రధానార్చకులు కిడాంబి వేణుగోపాల్ స్వామి తెలిపారు. గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేనివిధంగా అహోబిలంలో రెండు చోట్ల ఎగువ దిగువ అహోబిలం క్షేత్రాలలో ప్రతి ఏటా పాల్గొనమాసంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు జరిగిన బ్రహ్మోత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగాయన్నారు. రేపు దిగువ అహోబిలంలో రథోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుందని తెలిపారు. భక్తులు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని వ్రతంపై దర్శించుకుంటే వారికి పునర్జన్మ ఉండదని ప్రధాన అర్చకులు వేణుగోపాల్ స్వామి వివరించారు. పౌర్ణమి రోజున గరుడసేవ, తదుపరి చక్రస్నానం, తెప్పోత్సవం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.

## బ్రిటిష్ కాలంలో ఏర్పాటు చేసిన కేసీ కెనాల్ కి రిజర్వాయర్ లేదు :ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 13 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని ప్రతి సమస్యను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అసెంబ్లీ సమావేశాలలో ప్రస్తావిస్తూ పరిష్కారం వైపు కృషి చేస్తున్నారు. గత రెండు రోజుల క్రితం అసెంబ్లీలో గుండ్రేవుల రిజర్వాయర్ ప్రాజెక్టు గురించి మాట్లాడిన అంశంపై మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందించడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడో బ్రిటిష్ పాలనలో ఏర్పాటుచేసిన కేసీ కెనాల్ కు రిజర్వాయర్ లేదని 29 టీఎంసీల కెపాసిటీ ఉన్న తుంగభద్ర దగ్గర గుండ్రేవుల ప్రాజెక్టు రైతులకు చాలా అవసరమని అఖిలప్రియ అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగింది . ఏసీ కెనాల్ చివరి ఆయకట్టు వరకు నీరు అందాలంటే ఈ ప్రాజెక్టు చాలా అవసరమని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అసెంబ్లీ దృష్టికి తెచ్చారు. గుండ్రేవుల ప్రాజెక్టు కట్టడానికి చాలా టైం పడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ కూడా చెప్పడం జరిగిందన్నారు. అంతవరకు రైతులకు ఇబ్బంది కలగకుండా చాలావరకు సంబంధిత అధికారులు చివరి ఆయకట్టు వరకు నీరు అందాలని కష్టపడుతున్నారని గండ్లెవుర రిజర్వాయర్ ప్రాజెక్టు పూర్తయ్యేంతవరకు ముచ్చుమర్రి దగ్గర ప్రస్తుతం ఉన్న 3 పంపులకు బదులుగా నాలుగవ పంపును ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అఖిలప్రియ చేసిన విజ్ఞప్తి మేరకు అంతా స్పందించారు. అలాగే ఆళ్లగడ్డలో శిల్ప వెంచర్ అక్రమాలు , కేసీ కెనాల్ కాలువలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన విషయంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అఖిలప్రియ అసెంబ్లీ దృష్టికి తీసుకొని వచ్చారు.

## అంబేద్కర్ భవనానికి ప్రహరీ గోడ మంజూరు



**చిత్తూరు జిల్లా బ్యూరో కుప్పం పల్లె వెలుగు మార్చి 13 :** చిత్తూరు జిల్లా కుప్పం మండలం మల్లనూరులో ఉన్న అంబేద్కర్ భవనానికి ప్రహరీ గోడ మంజూరు అయింది. గురువారం అంబేద్కర్ భవనం ప్రహరీ గోడ నిర్మాణ పనులు కూటమి నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పార్టీ అధ్యక్షులు రమేష్, యూనిట్ ఇంచార్జ్ దాము, ఎమ్మార్పీఎస్ నాయకులు రాజ్ కుమార్, ప్రకాష్, భూత్ ఇంచార్జ్ నాగు, దళిత నాయకులు అన్నాదురై, కలై సెల్వం , గణేష్, అజిత్, వెంకటేష్, ప్రకాష్, నవీన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అసంపూర్తి గృహ నిర్మాణాల పూర్తికి చర్యలు

### జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

**ఏలూరు, చీఫ్ బ్యూరో మార్చి 13 : పల్లె వెలుగు** మండలాల్లో ప్రభుత్వం నిర్మిస్తున్న గృహ నిర్మాణాల్లో అసంపూర్తి గృహ నిర్మాణాల పూర్తికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి గురువారం సబ్ కలెక్టర్లు, రెవిన్యూ అధికారులతో గృహ నిర్మాణ అంశంపై కలెక్టర్ టేలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిఎంఏవై 1.0 కింద ఇల్లు మంజూరై వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్న బీసి, ఎస్సి, ఎస్టీలకు యూనిట్ విలువకు అదనంగా ఆర్థిక సహాయం అందిస్తుందన్న సంగతిని లబ్దిదారులకు వివరించి, త్వరితగతిన పూర్తిచేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో దాదాపు 49,436 వేల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీల గృహాలు వివిధ దశలలో నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. బి.సి. లు 27,150, ఎస్సీలు 18,452, ఎస్టీలు 3,293, పివిటిజిలు(ఆదివాసి గిరిజనులు) 541 మంది, లబ్దిదారులు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. గృహనిర్మాణం పూర్తికి యూనిట్ విలువ రూ.1.80 లక్షలకు అదనంగా ఎస్సీలు, బీసీలు అందరికీ రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు, పివిటిజి(ఆదివాసి గిరిజనులకు) లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అందిస్తుందని తెలిపారు. అయితే వీటి నిర్మాణాలను ఏప్రిల్ 2025 లోగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణం పూర్తి చేసుకొనే దశల వారీగా అదనపు మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాకు నేరుగా జమ చేస్తారన్నారు. ఈ మేరకు లబ్ధిదారులు ఇల్లు పూర్తి చేసుకోవడానికి తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని హౌసింగ్ పీడీ జి.సత్యనారాయణను కలెక్టర్ ఆదేశించారు. అలాగే గృహ నిర్మాణ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు ఎమెనిటిస్, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి లబ్దిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా సమన్వయంతో కృషి చేయాలన్నారు. సమావేశంలో నూజివీడు సబ్ కలెక్టర్,ఆర్డీవోలు, జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు,హౌసింగ్ పిడి సత్యనారాయణ,మండల తహాశీల్దారు,హౌసింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు



# మతోన్మాద వ్యతిరేక పోరాటాలకు సిపిఎం సన్నద్ధం

**సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మార్తినేని పాపారావు.**

కేసముద్రం, మార్చి 13 పల్లె వెలుగు మతోన్మాద వ్యతిరేక పోరాటాలకు సిపిఎం సన్నద్ధమని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మార్తినేని పాపారావు అన్నారు. గురువారం కేసముద్రం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం మండల విస్తృతస్థాయి సమావేశం మోడెం వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం 11 ఏళ్ల హాయంలో నూతనంగా ప్రభుత్వ సంస్థలు నిర్మించకపోగా, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను బడా పెట్టుబడి దారులకు అప్పనంగా కట్టబెడుతుందని అన్నారు. పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి నిధుల కేటాయింపులో సవతి తల్లి ప్రేమ చూపుతూ గతంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కన్నా ఉపాధి హామీ, విద్యా, వైద్యం ఇతర రంగాలకు కోత విధించిందని ఆవేదన వ్యక్తం చేశారు. మూడవసారి బిజెపి అధికారంలోకి వచ్చినా కూడా మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఊసేలేదన్నారు. తెలంగాణలో బిజెపికి చెందిన 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా తెలంగాణకు నిధులు రాబట్టడంలో వైఫల్యం చెందారని విమర్శించారు. కులాల, మతాల మధ్యలో వైశమ్య భేదాలు సృష్టించకుండా భిన్నత్వంలో ఏకత్వం లాగా అందరినీ సమానంగా చూడాలని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరంన్నర కావస్తున్నా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా కొత్త పథకాలను ముందుకు తెచ్చి తెలంగాణ ప్రజలను అయోమయానికి గురి చేస్తుందని అన్నారు. తెలంగాణలో అర్హులైన అందరికీ పింఛన్లు పెంచి ఇస్తామని చెప్పి ఇప్పటివరకు పెంచకుండా జాప్యం చేస్తున్నారని, పింఛన్ల కోసం లబ్ధిదారులు దరఖాస్తు చేసుకుని ఎదురుచూస్తున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించిన పంటలకు గిట్టు బాటు ధర కల్పించి మిర్చి క్వింటాకు రూ.25వేలు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. దేశంలో మహిళలు, వృద్ధులు, పిల్లలపై రోజురోజుకు అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని, అలాంటి సంఘటనలకు పాల్పడిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కోరారు.




ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా చూడాలని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని లేని యెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న, మండల కమిటీ సభ్యులు బొబ్బాల యాకూబ్ రెడ్డి, చాగంటి కిషన్, వేల్పుగొండ సావిత్ర, తాడబోయిన శ్రీశైలం, సోమారపు ఎల్లయ్య, నీరుటి జలంధర్, కావటి నర్స య్య పొన్నాల జ్యోతి, సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు, శాఖ సభ్యులు ముద్రకోల శ్రీను, రాజశేఖర్ సభ్యులు జ్యోతి, కవిత, సూర్ణపు ఉప్పలయ్య, బండి దర్గయ్య, సారయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పంటలకు గిట్టు బాటు ధర రాక రైతుల ఆత్మ హత్యలు.




**పడుతున్న రైతు. రైతుసంఘం మండల మహాసభలో జిల్లా కార్యదర్శి మేక వీరన్న**

**పాలకులు మారుతున్న ప్రభుత్వ విధానాలు మారడం లేదు. ప్రభుత్వ విధానాలతో గోస**

కేసముద్రం, మార్చి 13 పల్లె వెలుగు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కేసముద్రం మండల 3వ మహాసభ గురువారం చొప్పరి వెంకటయ్య అధ్యక్షతన మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధి హాజరైన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి మేక వీరన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాల వల్ల రైతు గోస పడుతున్నాడు. రైతు ఏడ్చినా రాజ్యం, ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడదనే నానుడి వాస్తవ రూపములో కనబడుతుందన్నారు. ఏళ్ళు గడుస్తున్నా, పాలకులు మారుతున్న ప్రభుత్వ విధానం మాత్రం మారటం లేదు, దీనికి ఉదాహరణగా రైతు పండించిన పంటలకు గిట్టు బాటు ధర రాక రైతులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు పండిచిన మిర్చి పంటకు 1 క్వింటాకు రూ.25 వేలు, మక్కలకు రూ.3 వేలు గిట్టుబాటు ధర కల్పించి, మక్కలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, సిపిఐ మహబూబాబాద్ మండల కార్యదర్శి తండా సందీప్, కౌటం ఉపేందర్, నల్లమాస వీరస్వామి, దాసరి యాకయ్య, మడత నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# హెూలీ పండుగను సురక్షితంగా బాధ్యతతో జరుపుకుందాం:

**జిల్లా ఎస్పీ డా.శబరిష్.పి ఐపీఎస్ హెూలీ పండుగను సురక్షితంగా మరియు బాధ్యతతో జరుపుకోవాలని ములుగు జిల్లా ఎస్పీ డా.శబరిష్.పి, ఐపీఎస్ తెలిపారు.**

ములుగు జిల్లా బ్యూరో : మార్చి 13( పల్లె వెలుగు )

హెూలీ పండుగ సందర్భంగా ములుగు జిల్లా పోలీస్ శాఖ తరపున ప్రజలకు కొన్ని సూచనలు చేశారు. ?? శుక్రవారం నాడు 6:00 గంటల నుండి 12 గంటల వరకు హెూలీ పండుగ జరుపుకోవాలి. తరువాత మీ కుటుంబ సభ్యులతో సమయాన్ని ఆనందంగా, ఉల్లాసంగా గడపండి.

?? చర్మానికి మరియు పర్యావరణానికి హానికరం కాని సహజ రంగులను ఉపయోగించండి. నీటి బెలూన్లు, గాజు పొడి కలిపిన రంగులు వాడరాదు.

?? ఇతరులపై బలవంతంగా రంగులు వేయకుండా, పరస్పర గౌరవంతో పండుగను జరుపుకుందాం. ఎవరైనా తమ అనుమతి లేకుండా బలవంతంగా రంగులు పూయడం, శారీరక లేదా మానసిక వేధింపులకు గురిచేయడం తీవ్రంగా నేరంగా పరిగణించబడుతుంది.

?? మద్యం సేవించి వాహనం నడపకండి. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ప్రమాదకరం మరియు చట్టవిరుద్ధం. ఈ పండుగ సమయంలో మీ అజాగ్రత్త రెండు కుటుంబాలలో (మీ కుటుంబంతో పాటు అవతలి వారి కుటుంబంలో కూడా) విషాదం నింపవచ్చు.

??ద్విచక్ర వాహనాలు లేదా ఇతర వాహనాలను సమూహాలుగా తరలించడం, వీధుల్లో అవాంఛిత రీతిలో తిరగడం అనుమతించబడదు.

?? ప్రజాస్థలాల్లో, బహిరంగ ప్రదేశాల్లో ఇతరులను ఇబ్బంది పెట్టడం, అసభ్యంగా ప్రవర్తించడం, మద్యం మత్తులో అల్లర్లు చేయడం నిషేధం.మర్యాదగా వ్యవహరించి, ప్రశాంతమైన పండుగను జరుపుకుందాం.

?? ఏదైనా అత్యవసర పరిస్థితిలో 100 డయల్ చేయండి లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించండి.

?? శాంతిభద్రతలకు భంగం కలిగించే, ప్రజలకు అసౌకర్యం లేదా ప్రమాదం కలిగించే ఏ చర్యైనా తీవ్రంగా పరిగణించబడుతుంది.

ఈ హెూలీ ప్రేమ, ఐక్యత, మరియు సంతోషాన్ని విస్తరించేలా జరుపుకుందాం! ఈ పండుగ మీ జీవితంలో ఆనందం, ఐక్యత, శాంతి మరియు సమృద్ధిని తెచ్చిపెట్టాలని మనసారా కోరుకుంటున్నాము.




# విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి: జిల్లా అధ్యక్షుడు ఎల్కతుర్తి రాజన్న

ములుగు జిల్లా ప్రతినిధి: మార్చి 13 (పల్లె వెలుగు )

ములుగు జిల్లా కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్కతుర్తి రాజన్న ఆధ్వర్యంలో సమావేశము ఏర్పాటు చేయనైనది ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రాజన్న మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాలనీ నుండి నేటి వరకు విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఎన్నో ధర్నాలు ఉద్యమాలు తెలంగాణ ఉద్యమాలు చేసి తెలంగాణ ఏర్పడ్డాక నిన్న మా బ్రతుకులు మారిపోయాయని ఆశించిన గత టిఆర్ఎస్ ప్రభుత్వం మాకు ఎలాంటి న్యాయం చేయలేదు ఈ ప్రభుత్వమైనా మాకు



అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపద్యంలో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి జనాభా ప్రాతిపదికన మా జాతికి బడ్జెట్ కేటాయించాలని ములుగు జిల్లా తరపున డిమాండ్ చేస్తున్నాము ఈ సమావేశంలో కడిగింది వీరాచారి ఎల్కతుర్తి శ్రీహరి బస్సు మహేష్ శ్రీలమంతుల నరసింహ చారి ఎర్రోజు రవీంద్ర చారి కందూజు భవన్ నారాయణ చారి రేసోజు శ్రీధర్ జ్ఞానేష్ గణేష్ విజ్ఞేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన. బి ఆర్ ఎస్. పార్టీ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి



ములుగు ప్రతినిధి : మార్చి 13(పల్లె వెలుగు

వెంకటాపురం మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బారాస పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు మద్రి కోటయ్య యాదవ్ గారి తండ్రి మద్రి పెద్ద మల్లయ్య నిన్న రాత్రి మృతి చెందగా. విషయం తెలుసుకొని గురువారం స్థానిక నాయకులతో కలిసి గ్రామానికి వెళ్లి మృతుడి పార్థివ దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళు లర్పించిన మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి సీనియర్ నాయకులు మల్క రమేష్..

అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి ఆ భగవంతుడు వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ ప్రగాఢ సానుభూతి తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చింతి రెడ్డి ప్రసాద్ రెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షులు సోమిడి రవి పుర ప్రముఖులు పెద్దలు చింతి రెడ్డి అనూజ్ రెడ్డి .మద్రి కేశవులు, గువ్వా వీరస్వామి వీర గాని సాంబయ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారులి

# ఇన్నర్ వీల్ అధ్యక్షురాలికి ఘనసన్మానం



ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 13 పల్లె వెలుగు ఆళ్లగడ్డ ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు ఉషారాణిని వివేకానంద ఆశ్రమం , ఆళ్లగడ్డ పట్టణంలోని కాళికామాత ఆలయ మహిళా కమిటీ సభ్యులు వేరువేరు చోట్ల ఘనంగా సన్మానించారు.పట్టణానికి చెందిన ఉషారాణి ఇన్నర్ విల్ క్లబ్ ద్వారా చేసిన, చేస్తున్న సామాజిక సేవను గుర్తించి ఘనంగా సన్మానించారు. మార్చ్ 7వ తేదీ పోరుమామిళ్ల సగిలేరు వద్ద వివేకానంద ఆశ్రమ సభ్యులు ఉషారాణిని ఘనంగా సన్మానించడంతోపాటు మహిళా ధాత్రి అవార్డుతో సత్కరించారు. సేవా రంగంలో గుర్తింపు పొందిన మహిళలకు ఈ అవార్డు ఇస్తున్నట్టు అందులో భాగంగా ఉషారాణి చేస్తున్న సేవలను అందిస్తోంది గుర్తించి ఈ అవార్డు అందజేసినట్లు వారు పేర్కొన్నారు. అలాగే పట్టణానికి చెందిన కాళికామాత ఆలయ మహిళా కమిటీ సభ్యులు మహిళా దినోత్సవ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన మహిళలను సన్మానించారు. ఇందులో భాగంగా ఇన్నర్ క్లబ్ ద్వారా ఉషారాణి చేస్తున్న సేవలను గుర్తించి సన్మానించారు. ఈ సందర్భంగా సన్మానాల గ్రహీత ఉషారాణి మాట్లాడుతూ సేవా రంగంలో తాను చేస్తున్న సేవలను గుర్తించి సన్మానించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సన్మానాలు అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. మహిళలకు ప్రోత్సాహం సహకారం అందిస్తే అన్ని రంగాలలో విజయం సాధిస్తారని ఆమె పేర్కొన్నారు.

# చలో పిఠాపురం



ప్రొద్దుటూరు పల్లె వెలుగు మార్చి :13 ఛలో పిఠాపురం కార్యక్రమం లో సమన్వయ కర్తలు డాక్టర్ దాసరి రవి శంకర్, మాదాసు మురళీ జనసేన పోలిశెట్టి సాయికుమార్ సార ధ్యం లో జనసైనికులు , ప్రసాద్, ఉమర్, రాంబాబు, నాగ మల్లి కార్జున, హరీష్, మనోజ్ తదితరులు.పిఠాపురం కూ....

# నేటి నుండి కృష్ణంపల్లి గ్రామంలో జమాల్ వల్లి ఉరుసు ఉత్సవాలు

## పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన ఎస్సై వినోద్ కుమార్



దువ్వూరు పల్లె వెలుగు పత్రిక ప్రతినిధి మార్చ: 13 మండల పరిధిలోని కృష్ణంపల్లి గ్రామంలో వెలసివున్న శ్రీ జమాల్ వల్లి ఉరుసు ఉత్సవాలు నేటి నుంచి మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం గంధం, శనివారం ఉరుసు అలాగే ఉరుసు మహెూత్సవం రోజున ఉదయం 8 గంటల నుంచి బండలాగుడు పోటీలు మరియు రెండు రోజులపాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు దర్గా కమిటీ సభ్యులు వెన్నపూస పుల్లారెడ్డి తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్, రూరల్ శివశంకర్ యాదవ్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు దాదాపు 200 మంది పోలీస్ సిబ్బందిచే పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు దువ్వూరు ఎస్సై వినోద్ కుమార్ తెలిపారు.

# పాతపేట హైస్కూల్ నందు సరస్వతీ పూజ కార్యక్రమం




పల్లె వెలుగు మార్చి 13 డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన 2024-25 నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సరస్వతీ పూజ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయుడు శేష శయన శర్మ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సినియర్ సివిల్ జడ్జి తంగమణి ,పట్టణ సిఐ ఇంతియాజ్ ,పట్టణ ఎస్సై శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష సమయంలో ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలన్నారు. ప్రస్తుత సమాజంలో ఇంటి దగ్గర సెల్ఫోన్ విరివిగా వాడడం వల్ల చదువు పై దృష్టి సారించలేకపోతున్నారని గుర్తు చేశారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని, మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. జీవితంలో అనేక ఒత్తిడులు వస్తాయని, వాటిని తట్టుకుని నిలబడినప్పుడే సాఫల్యం అవుతుందన్నారు. విద్యార్థిగా చదువు పైన దృష్టి సారించాలని, ఉపాధ్యాయుల సూచనలు, సలహాలు పాటించాలని వారు మాట్లాడారు. ఉపాధ్యాయులు సబ్జెక్టు వారిగా తగు సూచనలు చేశారు. విద్యార్థులకు హాల్ టికెట్లను పంపిణీ చేశారు. జడ్జి తంగమణి ని, సిఐ ఇంతియాజ్ ని, ఎస్సై శరత్ కుమార్ రెడ్డి ని శాలువా కప్పి పూలమాలతోసత్కరించారు. పూర్వ విద్యార్థి హుస్సేన్ మంచి గీతాన్ని ఆలపించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శివప్రసాద్, సుబ్బారెడ్డి, వెంకటరమణ, రవిశేఖర్, వెంకట లక్ష్మీ, రాధ, లక్ష్మయ్య,అనంత శ్రీనివాసులు, రఘునాథ్, ఎస్తేరమ్మ, లక్ష్మీకాంతరెడ్డి, మద్దిలేటి, సుబ్బరాయుడు, మధుసూదన్ రెడ్డి, విజయకుమార్, సుభాన్, శ్రీనివాసులు, జయసుబ్బరాయుడు, శివన్న, బాబు, ఆదినారాయణ, సురేష్, లీలావతమ్మ, సంజీవరెడ్డి, రమేష్, దేవేంద్రప్ప, భాను ప్రకాష్ రెడ్డి, భారతి, లక్ష్మీ ప్రభావతి, హుస్సేన్ భాను, శేష శయన శర్మ, మునిరాజు, ప్రసాద్ రావు, రవీంద్ర శర్మ,మహేష్, అల్లిపీరా, తదితరులు పాల్గొన్నారు.

# చలో కలెక్టరేట్ మహాధర్నా విజయవంతం చేయాలి

## తాడబోయిన శ్రీశైలం

**కేసముద్రం, మార్చి 13 పల్లె వెలుగు** భవన నిర్మాణ, అనుబంధ రంగాలలో పనిచేస్తున్న కార్మికుల హక్కుల సాధనకు మార్చి 20న నిర్వహించనున్న ఛలో కలెక్టరేట్ మహా ధర్నాను కార్మికులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాడబోయిన శ్రీశైలం పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం కల్వల గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు చెక్కల కట్టయ్య ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కోశాధికారి ఏదునూరి శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ ఉపాధ్యక్షులు లింగాల వెంకన్న, మేడబోయిన మల్లేశం, నూనె సుధాకర్, నాగన్న, వేముల ఏసు, లాలు, నాంపల్లి దామోదర్, ఏ.యాదగిరి, సిహెచ్ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



## సహజ రంగులతో 'హోలీ' మేలు

## చిర్ర యాకాంతం గౌడ్



**కేసముద్రం, మార్చి 13 పల్లె వెలుగు** కృత్రిమ రంగులతో కాకుండా సహజరంగులతో జరుపుకునే హోలీ మేలని శ్రీ వివేకవర్ధిని కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ అన్నారు. గురువారం మండలం లోని శ్రీవివేకవర్ధని హైస్కూల్లో విద్యార్థులతో సహజ రంగులతో హోలీ ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంవత్సరిక కార్యక్రమానికి హాజరై కీర్తిశేషులు ఉమేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించిన బారాస పార్టీ మండల అధ్యక్షులు మరియు పార్టీ నాయకులు...



**ములుగు జిల్లా. మార్చి 13 పల్లె వెలుగు** గురువారం. ములుగు జిల్లా.వెంకటాపూర్ (రామప్ప) మండలం..బూర్గుపేట గ్రామం. వెంకటాపూర్ మండల బారాస పార్టీ సీనియర్ నాయకులు బూరుగుపేట గ్రామ వాస్తవ్యులు ఉమ్మడి సాంబయ్య గారి కుమారుడు కీర్తిశేషులు ఉమ్మడి ఉమేష్ గత సంవత్సరం యాక్సిడెంట్లో అకాల మరణం చెందారు. గురువారం సంవత్సరిక కార్యక్రమం జరగగా ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులతో కలిసి ఉమేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించిన మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి. అనంతరం ఉమేష్ పవిత్రమైన ఆత్మకు శాంతి కలగాలని సాంబన్న కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని.ఆ భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యం కలిగించాలని కోరుకుంటూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్కా రమేష్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు అర్జీ నాయక్ చింతి రెడ్డి హానోజ్ రెడ్డి మాజీ సర్పంచులు భాష బోయిన జ్ఞానేందర్ సామర్ల రాజమౌళి మాజీ ఎంపిటిసి దగ్గు ప్రభాకర్ రావు గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటస్వామి ప్రముఖులు పెద్దలు పార్టీ నాయకులు పాల్గొన్నారు

## జిల్లా ప్రజలకు హోళీ శుభాకాంక్షలు.

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు ప్రతినిధి: మార్చి 13 పల్లె వెలుగు** హోళీ పండుగను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లా ప్రజలకు హోళీ వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హోళీ వేడుక ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో హోళీ వేడుక జరుపుకోవాలని అభిలషించారు. సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయబద్ధంగా హోళీ నిర్వహించుకోవాలని హితవు పలికారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**మల్కాజ్గిరి పల్లె వెలుగు మార్చి 13:** పురస్కరించుకొని గురువారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పివిఎన్ కాలనీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ప్రశాంత్ నగర్ కమ్యూనిటీ హాల్లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ విచ్చేసి వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకి ఇచ్చిన వాగ్దానాలు అమలు పరుస్తూ ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధికి పెద్ద ఎత్తున పథకాలను ప్రకటించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి చెందిన అధికారులు డిప్యూటీ కమిషనర్ రాజు మాట్లాడుతూ మల్కాజిగిరిలో మహిళా సమాఖ్య సభ్యులు చాలా చురుకుగా పాల్గొంటున్నారని రాబోయే రోజుల్లోప్రభుత్వ పథకాలను వారికి అందజేస్తామని తెలియజేశారు.

ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ మల్లికార్జున్

ఏ ఎమ్ హెచ్ ఓ మంజుల,

సానిటరీ సూపర్వైజర్ శ్రీ శ్రీనివాస్ ,లక్ష్మీ పాల్గొన్నారు

ఈ సందర్భంగా సమాఖ్య మహిళా సభ్యులు అతిధుల్ని సన్మానించారు.

ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పివిఎన్ కాలనీ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి కార్యదర్శి %=వవఖు%, మాధురి, వరలక్ష్మి ,మాధవి, రిసోర్స్ పర్సన్ అఖిల మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సత్యమూర్తి ,ఉమేష్ సింగ్ , బాబు, సత్యనారాయణ ,సంపత్, బ్రహ్మయ్య, రాము, కృష్ణంరాజు, నరసింహారెడ్డి ,రత్న భూషణ్, హరికిషన్, రామకృష్ణ ,లక్ష్మీ కవిత, రోజా రమణి కిషోర్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



## తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ కి ఘన నివాళి. ఐదు రోజుల్లోనే సంస్కృతం నుండి తెలుగులోకి రామాయాన్ని అనువాదించిన గొప్ప కవియత్రి మొల్ల: కుమ్మరి రాజు




**మల్కాజ్గిరి పల్లె వెలుగు మార్చి 13:** తొలి తెలుగు మహిళ కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ 585 వ జయంతి సందర్భంగా గురువారం వివేకానంద రైసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో మల్కాజిగిరి నియోజకవర్గం, గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ వివేకానంద విగ్రహం వద్ద కవియత్రి మొల్ల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వివేకానంద రైసింగ్ సొసైటీ అధ్యక్షుడు కుమ్మరి రాజు మాట్లాడుతూ రామాయణాన్ని సంస్కృతంలో నుండి తెలుగులోకి అందరికీ అర్థమయ్యే రీతిలో ఐదు రోజుల్లోనే రచించిన గొప్ప కవయిత్రి మల్లమాంబ అని అన్నారు. కార్యక్రమంలో వివేకానంద రైసింగ్ సొసైటీ సభ్యులు మహమ్మద్ రషీద్, వెంకటరమణ, జంగాల శ్రీరామ్ యాదవ్, లచ్చయ్య, దశరథ్, వంశీ , తదితరులు పాల్గొన్నారు.

## 53 కిలోల బంగారం విడుదల కోరుతూ గాలి జనార్దన్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ల కొట్టివేత



కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్ధన్ రెడ్డి, ఆయన కుమారుడు కిరీట్ రెడ్డి, కూతురు బ్రాహ్మణి దాఖలు చేసిన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. 53 కిలోల బంగారం, బాండ్ల విడుదల కోరుతూ వారు మూడు పిటిషన్లు దాఖలు చేశారు. స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ లిమిటెడ్లో ఉన్న బాండ్లు, బంగారు ఆభరణాలను విడుదల చేసేలా సీబీఐకి ఆదేశాలు ఇవ్వాలని వారు తమ పిటిషన్లో పేర్కొన్నారు. 2011 సెప్టెంబర్ 5వ తేదీన ఓబుళాపురం మైనింగ్ కేసులో గాలి జనార్ధన్ రెడ్డిని సీబీఐ అరెస్టు చేసింది. అరెస్టు సమయంలో ఆయన ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు నిర్వహించింది. ఆ సమయంలో 53 కిలోలున్న 105 బంగారు ఆభరణాలు, నగదు, బాండ్లను సీబీఐ సీజ్ చేసింది. వీటిని విడుదల చేయాలంటూ ఈ ముగ్గురు దాఖలు చేసిన పిటిషన్లను సీబీఐ కోర్టు కొట్టి వేసింది. దీంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న ధర్మాసనం వారి పిటిషన్లను కొట్టి వేసింది. సీబీఐ కోర్టులోనే పరిష్కరించుకోవాలని హైకోర్టు తెలిపింది.

## మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలి




**అమరాపురం పల్లె వెలుగు న్యూస్, మార్చి 13–**మహిళలు అన్ని రంగాల్లోనూ సత్తా చాటాలని ఆర్డిటి రీజినల్ డైరెక్టర్ మల్లికార్జున మరియు సిడిపిఓ శాంతా లక్ష్మి తెలిపారు. గురువారం అమరాపురం ఆర్డిటి కాలనీలో ఆర్డిటి కమ్యూనిటీ భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రీజినల్ డైరెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ గతంలో మహిళలు ఇంటి పనికి, వంట పని చేసేవారని, ప్రస్తుతం విద్యావంతులు కావడంతో అన్ని రంగాల్లోనూ దూసుకుపోతున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆడపిల్లలను పదవ తరగతి, ఇంటర్ వరకు మాత్రమే చదివిస్తూ తక్కువ వయస్సులోనే పెళ్లిళ్లు చేస్తున్నారని తెలిపారు. 18 సంవత్సరంలోపు పెళ్లిళ్లు చేయడం నేరమని పిల్లలను బాగా చదివించి ఉన్నత విద్యను చదివి జీవితంలో బాగా స్థిరపడతారని తెలిపారు. ఆడపిల్లలను చిన్నచూపు చూడకూడదని మగ పిల్లల తో సాటి సమాన హక్కులు ఉంటాయని తెలిపారు. అనంతరం ఆర్డిటి సంస్థలో పనిచేస్తున్న నెట్వర్క్ మండలా లీడర్లు చురుగ్గా పనిచేయాలని ఆయన కోరారు. పలువురు మహిళా సంఘాల సభ్యులు మహిళా బ్యాంకు ఏర్పాటు చేయాలని కోరడంతో ఆర్డిటి సంస్థకు మనవి పత్రం అందిస్తే తప్పకుండా మహిళ బ్యాంకు ఏర్పాటు చేయడానికి అవకాశం ఉందని రీజినల్ డైరెక్టర్ మల్లికార్జున తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటీఎల్ మీనాక్షి,అంగన్వాడి సూపర్వైజర్ కమలమ్మ, నెట్వర్క్ మండల లీడర్లు మరియు మహిళలు పాల్గొన్నారు

## గొంతు కోసి బంగారు సరుడు తీసుకెళ్లిన దుండగుడు.



**కమలాపురం పల్లె వెలుగు పత్రిక ప్రతినిధి మార్చి 13** గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు.

కమలాపురం నగరంలోని గిడ్డింగ్ వీధి లో నివాసం ఉంటున్న కరంగూడి లక్ష్మీదేవి పై కత్తితో గుర్తుతెలియని దుండగులు దాడి చేసి బంగారు సరుడుతీసుకెళ్లిన దుండగుడు. గురువారం

ఒంటరిగా ఉన్న మహిళ ఇంట్లో దూరి కంట్లో కారం పొడి చల్లి గొంతు కోసి పది తులాల బంగారు సరుడు తీసుకెళ్లిన దుండగుడు. మహిళ పై ముక్కు. మెడ. పలుచోట్ల కత్తితో దాడి చేసిన దుండగులు. తీవ్ర రక్త స్రావంతో పడి ఉన్న క్షతగాత్రురాలిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కడప నగరంలోని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు . బంగారు కావాలి ఇస్తే ఏమీ చేయను ఇవ్వకపోతే చంపేస్తానంటే బెదిరించిన పక్కింటి ఆకుల నవీన్ అంటూ తెలియజేసిన బాధితురాలు బాధితురాలి భర్త కమలాపురం నగర పంచాయతీ కార్యాలయంలో పంపు ఆపరేటర్ గా పనిచేస్తున్న కరంగూడి శేఖర్ రెడ్డి. హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న పోలీసులు. కేసు నమోదు చేశామన్నారు..

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి



**పాములపాడు మర్చి 13 పల్లె వెలుగు–:** మండల పరిధిలోని మద్దూరు గ్రామ పంచాయతీ మజార గ్రామమైన కృష్ణ నగర్ లో విద్యుత్ షాక్ తో కామేశ్వరరావు 45 సంవత్సరముల వ్యక్తి మృతి సంఘ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది స్థానికులుతెలిపిన వివరాల మేరకు జొన్న పంటను కోసి హార్వెస్టర్ మిషన్ కు కరెంటు తీగలు తగిలి మృతి చెందినట్లు తెలిపారు మృతునికి భార్య దుర్ కుమారులు ఉన్నారు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టినట్లు ఎస్సై సురేష్ బాబు తెలిపారు

## నారాయణఖేడ్ నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించి పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్



**నారాయణఖేడ్ /మార్చ్/14/ పల్లె వెలుగు** నారాయణఖేడ్ పట్టణంలోని గురువారం స్థానిక ఐబి లో గెస్ట్ హౌస్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని నారాయణఖేడ్లో వలసలు ఆపాలంటే ముఖ్యంగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని పరిశ్రమలు ఏర్పాటు చేయాలంటే అధిక నిధులు కేటాయించాలని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పొత్తు ధర్మాన్ని పాటించి ఇచ్చిన మాట నిలబెట్టుకొని తమ పార్టీకి ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించడంపై అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చిరంజీవి అశోక్ పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు షూ, టై, బెల్టుల పంపిణీ.

**కేసముద్రం, మార్చి 13 పల్లె వెలుగు** ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాలలో గ్రామానికి చెందిన గంధం సతీష్–సమత ల పుత్రుడు గంధం రియాన్ష్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు షూ, టై, బెల్టులను పంపిణీ చేశారు. విద్యార్థుల మధ్య తమ కుమారుడి పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం పట్ల రేయాన్ష్ తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ఇంచార్జ్ హెచ్.ఎం సూర్యనారాయణ, పాఠశాల హెచ్.ఎం.నెహ్రూ, ఉపాద్యాయులు సురేష్, ప్రవీణ్, సరళా దేవి తదితరులు పాల్గొన్నారు.



# వడదెబ్బపై కూలీలకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలి

## మండలంలో అన్నిచోట్ల ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకోవాలి

## తాడ్వాయి తాహసిల్దార్ జె సురేష్ బాబు

ములుగు జిల్లా బ్యూరో : మార్చి 13 ( పల్లె వెలుగు ) ప్రస్తుత వేసవి కాలంలో కూలీలు, ప్రజలు, విద్యార్థులు వడదెబ్బ బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, అందుకు అధికారులు సిబ్బంది విద్యార్థులకు ప్రజలకు కూలీలకు అవగాహన కల్పించాలని, స్థానిక తాసిల్దార్ జె సురేష్ బాబు, ఎంపీడీవో సుమన వాణి, ఎం పీ ఓ శ్రీధర్ రావు, ఎంఈఓ కేశవరావు లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు భవన్ లో మండల వైద్య, విద్య, వ్యవసాయ శాఖ, పంచాయతీ కార్యదర్శులు, ఐసిడిఎస్ ఉద్యోగులు, మరియు వివిధ శాఖల అధికారులు సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఈ వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు అధిక మొత్తంలో నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని పనికి ఆహార పథకం వెళుతున్న కూలీలకు, వ్యవసాయ కూలీలకు అవగాహన కల్పించడమే కాకుండా వారు పని చేస్తున్న చోట్ల త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. మండల వ్యాప్తంగా ఎక్కడనైనా ఓఆర్ఎస్ ప్యాకెట్లు లేవనే ఆరోపణ రావద్దని, అవసరమైన పక్షంలో అదనపు ఓఆర్ఎస్ ప్యాకెట్లను తెప్పించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. మండలంలో వివిధ శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, వడదెబ్బకు గురైన వ్యక్తులకు సకాలంలో వైద్య సేవలు అందించడానికి వైద్యులు సిద్ధంగా ఉండాలని అన్నారు. డాక్రా గ్రూపు మహిళలచే వృద్ధులకు అవగాహన కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు.బడి పిల్లలను ఎట్టి పరిస్థితిలో బయటికి పంపవద్దని విద్యాశాఖ అధికారులకు సూచించారు. గ్రామాలలో ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడిన పక్షంలో వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని, వేసవి కాలం ముగిసే వరకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. కూలీలు వడదెబ్బకు గురైన పక్షంలో వెంటనే వారిని తరలించడానికి 108 సిబ్బంది అప్రమత్తంగా ఉండి దగ్గర్లోని



ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. కూలీలు ప్రతిరోజు 11 గంటల లోపే పనులను ముగించుకోవాలని, వృద్ధులు ఆరుబయట తిరగకుండా సూచనలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యుఎస్ ఏఈ నవీన్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు, మండల వ్యవసాయ శాఖ అధికారి కుమార్ యాదవ్, కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రంజిత్, కొడిశెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ, ఐసిడిఎస్, ఐకెపి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన శ్రీవారి తెప్పోత్సవాలు



తిరుమల, మార్చి 13 తిరుమలలో ఐదు రోజుల పాటు జరిగిన శ్రీవారి వార్షిక తెప్పోత్సవాలు గురువారం ముగిశాయి. చివరిరోజు మలయప్పస్వామి శ్రీదేవి, భూదేవి సమేతంగా తెప్పపై విహరించారు. ముందుగా స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను నాలుగు మాడవీధుల్లో ఊరేగించి పుష్కరిణి వద్దకు తీసుకువచ్చారు. అక్కడ విద్యుత్, పుష్పాలతో సర్వాంగసుందరంగా అలంకరించిన తెప్పపై శ్రీదేవి భూదేవి సమేతంగా ఆశీనులై పుష్కరిణిలో ఏడు చుట్లు విహరించి భక్తులను కటాక్షించారు. కాగా.. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్వీఎన్ భట్టి తెప్పోత్సవాల్లో పాల్గొన్నారు. ఆయన శుక్రవారం శ్రీవారిని దర్శించుకోనున్నారు.

# స్వర్గీయ వీరనారి చాకలి ఐలమ్మ కుటుంబాన్ని పరామర్శించిన ఎన్ హెచ్ ఆర్ సి. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య





## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి గారి వ్యక్తిగత సహాయకులు విజేందర్ రెడ్డితో కలిసి చిట్యాల రామచంద్రంకు ఘన నివాళులు

పాలకుర్తి/ జనగామ జిల్లా: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు స్వర్గీయ వీరనారి చాకలి ఐలమ్మ (చిట్యాల ఐలమ్మ) కుటుంబాన్ని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, సామాజికవేత్త, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి గారి వ్యక్తిగత సహాయకులు దొంతి విజేందర్ రెడ్డితో కలిసి పరామర్శించారు. ఇటీవల ఐలమ్మ మనుమడు చిట్యాల రామచంద్రం గారు పరమపదించగా వారి చిత్రపటానికి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. రామచంద్రం కొడుకు సంపత్ ఇటీవల ప్రమాదంలో గాయపడగా ఆరోగ్యం గురించి వాకబు చేసి మనోధైర్యంగా ఉండాలని సూచించారు. కోడలు శ్వేతఐలమ్మను ఓదార్చారు. 20 సంవత్సరాలుగా రామచంద్రం పాలకుర్తి గ్రామ సర్పంచ్ గా నిస్వార్థంగా, నిజాయితీగా సేవలు అందించడం గొప్ప విషయం అని వారు గుర్తు చేశారు. త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన సంపత్-శ్వేతఐలమ్మల కుటుంబ దీనపరిస్థితి చూసి చలించారు. ఇటీవల తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలిగా గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రకటించిన శ్వేతఐలమ్మను అధికారికంగా నియమించి తెలంగాణ తల్లి, త్యాగమూర్తి చాకలి ఐలమ్మ కుటుంబానికి తగిన గౌరవం, గుర్తింపు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రత్యేకంగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రిగారికి డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య విజ్ఞప్తి చేశారు. శ్వేతఐలమ్మ-సంపత్ ల పరిస్థితిని గౌరవ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు దొంతి విజేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యదర్శి కోమాండ్ల శ్రీనివాస్, జనగామ జిల్లా ఇన్చార్జి బస్కే నాగరాజు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు విసంపెల్లి నగేష్, సోషల్ మీడియా టీం సభ్యులు ఎం రాజేందర్, గణేష్, మాజీ సర్పంచ్ కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**స్పందించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి** ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు విజేందర్ రెడ్డి ద్వారా పూర్తి సమాచారం తెలుసుకున్న గౌరవ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి స్పందించారు. ఐలమ్మ కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని, రామచంద్రం గారి కర్మలకు సంబంధించిన అన్ని ఖర్చులు భరిస్తామని తగిన ఏర్పాట్లకు పూర్తి ఆదేశాలు ఇచ్చారని, అలాగే ప్రమాదంలో గాయపడిన సంపత్ ఆరోగ్యానికి మెరుగైన వైద్యం కోసం పూర్తి సహకారం అందిస్తామని, గౌరవ ముఖ్యమంత్రిని కలిసి శ్వేతాఐలమ్మకు మహిళా కమిషన్ సభ్యురాలి నియామక విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారని విజేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఆర్ సి. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మానవతా హృదయంతో స్పందించి తగు ఏర్పాట్లకు ఆదేశాలు ఇచ్చిన గౌరవ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి గొప్పమనసుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీనివాసుడి ఆశీస్సులతో అమరావతి పునర్నిర్మాణం

## 15న శ్రీవారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహిస్తాం: టీటీడీ చైర్మన్



గుంటూరు, మార్చి 13 శ్రీనివాసుడి దివ్య ఆశీస్సులతో అమరావతి పునర్నిర్మాణానికి ఏర్పాట్లు జరగుతున్నాయని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అన్నారు. ఈ నెల 15న రాజధాని అమరావతిలోని వెంకటపాలెం గ్రామంలో ఉన్న శ్రీ వేంటేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో జరగనున్న శ్రీవారి కల్యాణోత్సవ ఏర్పాట్లను గురువారం ఆయన పరిశీలించారు. అనంతరం టీటీడీ ఈవో జె.శ్యామలరావుతో కలిసి విలేకరులకు కల్యాణ మహోత్సవ ఏర్పాట్ల గురించి తెలియజేశారు. ఈ నెల 15వ తేదీ సాయంత్రం 6:30 నుంచి 8:30 గంటల వరకు జరిగే శ్రీనివాస కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు. అమరావతి పునర్నిర్మాణానికి మొదటి విడతగా రూ.30 వేల కోట్లతో పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో శ్రీనివాస కళ్యాణం జరగనుండటం ఆనందంగా ఉందన్నారు. శ్యామలరావు మాట్లాడుతూ కల్యాణానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్టు చెప్పారు.

**ఆధ్యాత్మిక నగరంగా అమరావతి: మంత్రి ఆనం**

వెంకటపాలెంలో శ్రీవారి కల్యాణోత్సవంతో రాజధాని అమరావతి ఆధ్యాత్మిక నగరంగా మారనుందని దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. శ్రీవారి కల్యాణోత్సవ ఏర్పాట్లను మంత్రుల బృందం గురువారం పరిశీలించింది. ఏర్పాట్లకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేసింది.

# ఏయూ మాజీ వీసీపై విజిలెన్స్ అక్రమాలపై విచారణ..

## 60 రోజుల్లో నివేదిక బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం వర్సిటీకి మళ్లీ పూర్వవైభవం తెస్తాం: లోకేశ్

అమరావతి, మార్చి 13 ఆంధ్రా యూనివర్సిటీ మాజీ వీసీ ప్రసాదరెడ్డి హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై 60 రోజుల్లోగా విజిలెన్స్ విచారణను పూర్తిచేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. గురువారం ఉదయం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాస్, వెలగపూడి రామకృష్ణ, గణబాబు, విష్ణుకుమార్‌రాజు, కొణతాల రామకృష్ణ అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ఏయూలో జరిగిన అవకతవకలపై ప్రభుత్వానికి అనేక ఫిర్యాదులు అందాయని తెలిపారు. 'మాకు అందిన సమాచారం ప్రకారం.. రూసా నిధుల దుర్వినియోగం, ఇస్రో నుంచి వచ్చిన రూ.25లక్షలను ఖర్చుచేసే విషయంలో నిబంధనలు ఉల్లంఘించారని ఫిర్యాదు అందింది. అవినీతి, అధికార దుర్వినియోగం, విద్యార్థులను రాజకీయ కార్యకలాపాలకు వినియోగించారని మా దృష్టికి వచ్చింది. మాజీ సీఎం జగన్ విశాఖపట్నం వెళితే ఆయనకు స్వాగతం పలికేందుకు తరగతులు నిలిపివేసి విద్యార్థులను రోడ్లపై నిలిపారు. ఏయూ రిజిస్ట్రార్ సహా అనేక అక్రమ నియామకాలు చేశారు. దూరవిద్య పరీక్షల నిర్వహణలో ప్రైవేటు కళాశాలల నుంచి లంచాలు తీసుకోవడం, రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించివైసీపీకి అనుకూలంగా ప్రచారం నిర్వహించడం వంటి తీవ్రమైన అభియోగాలు మాజీ వీసీ ప్రసాదరెడ్డిపై వచ్చాయి. దీనిపై ఇన్‌చార్జి వీసీ ఒక కమిటీని నియమించి అవకతవకలపై నివేదిక కోరారు. ఎమ్మెల్యేల విజ్ఞప్తి మేరకు 60 రోజుల్లోనే విచారణ పూర్తిచేసి ప్రభుత్వానికి నివేదికను అందించాలని విజిలెన్స్‌ను ఆదేశిస్తాం. ఆ నివేదిక వచ్చిన వెంటనే వర్సిటీలో అక్రమాలకు బాధ్యులైన వారిపట్ల కఠినంగా



వ్యవహరిస్తాం. ఎవరినీ ఉపేక్షించేది లేదు. మరోసారి ఇలాంటి పొరపాటు చేయాలంటే భయపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఏయూలో విద్యనభ్యసించిన ఎందరో ప్రముఖులు పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులుగా రాణించారు. ఏయూలో చదివిన వ్యక్తి ఈరోజు బ్యాంక్ ఆఫ్ అమెరికాకు చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యేల్లో చాలామంది ఏయూలో చదువుకుని ఈ స్థాయికి వచ్చారు. నన్ను విద్యాశాఖ మంత్రిగా నియమించేటప్పుడు ఈ ఐదేళ్లలో ఒక్క ప్రభుత్వ వర్సిటీ అయినా టాప్-100 ర్యాంకింగ్‌లో ఉండాలని సీఎం చెప్పారు. అందుకే ఖరగ్‌పూర్ ఐఐటీలో మ్యాథ్స్ ప్రొఫెసర్‌గా పనిచేసిన రాజశేఖర్‌ను ఏయూ వీసీగా నియమించాం. ఈ వర్సిటీలో విద్యా ప్రమాణాలు పెంచి మళ్లీ పూర్వవైభవం తీసుకువస్తాం' అని లోకేశ్ హామీ ఇచ్చారు.

**సమగ్ర విచారణ జరిపించాలి: ఎమ్మెల్యేలు** అంతకుముందు ఎమ్మెల్యేలు మాట్లాడుతూ మాజీ వీసీ ప్రసాదరెడ్డి హయాంలో ఆంధ్రా యూనివర్సిటీలో జరిగిన అవినీతి, అక్రమాలను వివరించారు. 'ప్రసాదరెడ్డి నిబంధనలకు విరుద్ధంగా ప్రొఫెసర్ల నియామకాలు చేశారు. ఆయనకు నచ్చని ప్రొఫెసర్లు 10 నిమిషాలు ఆలస్యంగా వస్తే రూ.25వేలు ఫైన్ వేశారు. తాను వస్తున్నప్పుడు నిలబడలేదనే కారణంగా మరో ఇద్దరు ఎస్టీ ప్రొఫెసర్లపై లేనిపోని ఆరోపణలు మోపి సస్పెండ్ చేశారు. నిధులు దారి మళ్లించారు. ఏయూను ఒక పార్టీకి అడ్డాగా మార్చారు. వర్సిటీ సెనేట్ హాలులో రాజకీయ నాయకుల పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఇలాంటి వ్యవహారాలు భవిష్యత్తులో జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలి' అని పల్లా శ్రీనివాసరావు కోరారు. వెలగపూడి రామకృష్ణ మాట్లాడుతూ, 'ఎంతో ఘన చరిత్ర ఉన్న ఆంధ్రా యూనివర్సిటీని మాజీ వీసీ ప్రసాదరెడ్డి వైసీపీ కార్యాలయంగా మార్చేశారు. జగన్ హెలికాప్టర్ దిగడానికి హెలిప్యాడ్ కోసం ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో సుమారు 71.05 ఎకరాల్లో 50 నుంచి 70 సంవత్సరాల నాటి భారీ వృక్షాలను నరికేశారు' అని ఆరోపించారు. జీవీఎంసీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థుల ఎంపిక, బి-ఫారాలు ఇవ్వడం, ప్రచారం కూడా వర్సిటీ కేంద్రంగానే నిర్వహించారని గణబాబు తెలిపారు. ఏయూలో భూములు కబ్జాలు, ఆక్రమణలకు గురయ్యాయని, దీనిపైనా విచారణ జరిపి వర్సిటీ భూములను కాపాడాలని, మద్యం, డ్రగ్స్ వర్సిటీలోకి వెళ్లకుండా అరికట్టాలని ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు కోరారు. ఏయూను రాజకీయ క్రీడలకు వేదికగా మార్చేయడం విచారకరమని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. ఆంధ్రా వర్సిటీతో పాటు రాష్ట్రంలోని అన్ని వర్సిటీలను ప్రక్షాళన చేయాలని కోరారు.

# ఒంటరి వృద్ధ భక్తులే టార్గెట్

## మత్తుమందు ఇచ్చి దోచుకుంటున్న ఇద్దరి అరెస్ట్



తిరుమల, మార్చి 13 దైవ దర్శనానికి వచ్చే వృద్ధ భక్తులను టార్గెట్ చేస్తూ.. మత్తుమందు ఇచ్చి దోచుకుంటున్న ఇద్దరిని తిరుమల పోలీసులు అరెస్ట్ చేశారు. టూటౌన్ పోలీసుల కథనం మేరకు.. ఈ ఏడాది జనవరి 5న ఓ భక్తురాలు..శ్రీవారి ఆలయ తూర్పు మాడవీ?ధిలోని గ్యాలరీలో కూర్చుని ఉన్న తనకు దర్శనం చేయిస్తామని నమ్మించి మత్తు మాత్రలు ఇచ్చి తాళిబొట్టు చైన్, చెవి దిద్దులు తీసుకెళ్లారని తిరుమల టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కొందరు అనుమానితుల వీడియోలు, ఫొటోలతో తమిళనాడులోని ప్రధాన నగరాల్లో గాలించారు. భక్తురాలిని దోచుకున్నవారు తమిళనాడులోని విల్లుపురానికి చెందిన విజయ్‌కుమార్, అతని పిన్ని శారదగా తేలింది. వీళ్లిద్దరూ ఆలయాలకు వెళ్లే ఒంటరి వృద్ధ భక్తులను లక్ష్యంగా చేసుకుని, మాయమాటలు చెప్పి దగ్గరై ఆ తర్వాత ఆహారంలో నిద్ర మాత్రలు ఇస్తారు. భక్తులు మత్తులోకి వెళ్లగానే వారి శరీరంపై ఉన్న బంగారు వస్తువులను దోచుకెళుతున్నట్టు తేలింది. వీరిపై ఇప్పటికే తమిళనాడులో చాలా కేసులు ఉండటంతో పాటు జైలు శిక్షలూ అనుభవించినట్టు పోలీసుల దర్యాప్తులో వెలుగు చూసింది. తమిళనాడులోని మూడు జిల్లాల పోలీసులు వీరి కోసం గాలిస్తున్న క్రమంలో ప్రత్యేక నిఘాతో తిరుమల పోలీసులు కాంచీపురంలో విజయకుమార్, శారదను గురువారం అరెస్ట్ చేశారు. వారి నుంచి 21 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.45 వేల నగదు, 3 సెల్‌ఫోన్లు, 6 మత్తు మాత్రలు, ఓ కారు స్వాధీనం చేసుకున్నారు.

# బాబోయ్ బంగారం! రూ. 90 వేలు దాటిన పసిడి

గత కొంతకాలంగా చుక్కల్లో విహరిస్తున్న బంగారం ధరలు మరోమారు భగ్గుమన్నాయి. దేశీయ విఫణిలో తొలిసారి నిన్న రూ. 90 వేల మార్కును చేరుకుని జీవితకాల గరిష్ఠానికి చేరుకున్నాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో నిన్న 10 గ్రాముల బంగారం ధర తొలిసారి రూ. 90 వేలు దాటింది. పసిడితోపాటు పెరిగే వెండి కిలో ధర రూ. 1.03 లక్షలకు చేరింది.

అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ అధికారం చేపట్టిన తర్వాత మొదలైన వాణిజ్య యుద్ధానికి తోడు, పలు దేశాలపై సుంకాలు పెంచుతామన్న హెచ్చరికల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి నెలకొంది. అది అంతిమంగా బంగారం ధరలపై ప్రభావం చూపుతోంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com